# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, అక్టోబర్ 20, 2025 | సంపుటి - 20 | సంచిక 40 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## జేఈఈ మెయిన్ పరీక్షల తేదీలను ప్రకటించిన ఎన్‌టీఏ..!

JEE (Main)

Joint Entrance Examination

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జేఈఈ మెయిన్ 2026 పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలు జనవరి, ఏప్రిల్‌లో రెండు సెషన్‌లో జరుగనున్నది. తొలి సెషన్ జనవరి 21 నుంచి 30 మధ్య జరుగనుండగా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. అభ్యర్థులు jeemain.nta.nic.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పింది. ఏప్రిల్ ఒకటి నుంచి 10 మధ్య రెండో సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. తరువాయి 2లో

## గత ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణం ధరణి చట్టమే

భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు మీ మీద తిరగబడే అవకాశం ఉందని అన్నారు. లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిల్పకళావేదికలో సిఎం మీడియాతో మాట్లాడుతూ.. కన్నతల్లి పై ఉన్న మమకారాన్నే తెలంగాణ ప్రజలు భూమిపై చూపించారని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందని విమర్శించారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారని, తమ గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు..బిఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం అని అన్నారు. అధికారంలోకి వస్తే.. ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చామని, తమ ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చామని తెలియజేశారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదని..ఇచ్చినా పరీక్షలు పెట్టలేదని, ఒకవేళ పరీక్షలు పెట్టిన ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి అని అన్నారు.

### మా ప్రభుత్వం రాగానే ధరణి తొలగించి భూభారతి తెచ్చాం

### సర్వేయర్లకు నియామక పత్రాలు పంపిణీ చేసిన రేవంత్ రెడ్డి..



హైదరాబాద్ : శిక్షణ పొందిన సర్వేయర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గత కేసీఆర్ ప్రభుత్వం మీద సీఎం విమర్శలు గుప్పించారు. తెచ్చిన ధరణి చట్టం.. కొందరికి చుట్టంగా మారిందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 'ధరణి చట్టాన్ని అడ్డు పెట్టుకుని ఆధిపత్యం చెలాయించాలని చూశారు. గత ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణం ధరణి చట్టమే. అధికారం లోకి రాగానే ధరణి భూతాన్ని వదిలించాం. భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్ సర్వేయర్లను తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు.. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో పునరావాస కేంద్రం గా ఉండేది. అధికారంలో రాగానేని ప్రక్షాళన చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టుల్లో కేసులు వేసి ఆపాలని చూశారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశాం' అని సీఎం రేవంత్ తెలిపారు. 2లో



## దేశభద్రతకు ముప్పు కలిగిస్తే ఊరుకోం..

### బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ : దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పించుకోలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. దేశ అంతర్గత భద్రత విషయంలో రాజీలేదని స్పష్టం చేశారు. ఆదివారం సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు బండి సంజయ్. రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లే వేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే తమ హెచ్చరిక అని పేర్కొన్నారు బండి సంజయ్ కుమార్. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని.. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతోందని వార్నింగ్ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదని చెప్పుకొచ్చారు. తరువాయి 2లో



## టీటీడీ ట్రస్టులో బంజారాలకు అవకాశం కల్పించాలి

### ఎంపీ ఈటల రాజేందర్

తిరుమల : టీటీడీ ట్రస్టులో కూడా బంజారాలకు అవకాశం కల్పించాలని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. హాథిరాంజీ బాబా మఠానికి చెందిన భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆరో పించారు. హాథిరాంజీ బాబా మఠాన్ని కూల్చివేయకుండా కొనసాగించాలని.. మిగిలిన భూములని కాపాడాలని కోరారు. ఈ మఠానికి సంబంధించిన బాధ్యతలు బంజారాలకి అప్పగించాలని విన్నవించారు ఎంపీ ఈటల రాజేందర్.

## ఇంతకు ముందు లెక్క ఉండది.. అందరి లెక్కలు తేలుస్తాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావ్వాలిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలస్తామన్నారు. రాజేంద్ర నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, 2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో ఆదివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆక్రమణల పేరుతో పేదల ఇండ్లను కూలుతున్నారని.. ఇప్పటివరకు ఒక్క బడా వ్యక్తి ఇంటిని కూల్చలేక పోయిందని.. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని విమర్శించారు. బడా నేతల ఇళ్లు కూల్చివేసేందుకు హైడ్రాకు దారి దొరకడం లేదని.. కానీ, పేదల వద్ద తరువాయి 2లో



## పండుగ ప్రయాణికుల కోసం నార్త్ రైల్వే 17 ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ: దీపావళి, ఛత్ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారత రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈనెల 20వ తేదీన ఢిల్లీలోని వివిధ రైల్వేస్టేషన్ల నుంచి పలు కీలక నగరాలకు 17 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఢిల్లీ నుంచి బీహార్, జారా?ండ్, ఈశాన్య భారతంలోని పలు సిటీలను కలుపుతూ ఈ రైళ్లు ప్రయాణించనున్నాయి. పండుగ ప్రత్యేక రైళ్లు న్యూఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్, ఢిల్లీ జంక్షన్‌తో సహా పలు ప్రధాన స్టేషన్ల నుంచి రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నార్తరన్ రైల్వే అదనపు టిక్కెట్ కౌంటర్లు, వెయిటింగ్ హాళ్లను ఏర్పాటు చేసింది. ఈ స్టేషన్లలో భద్రతా చర్యలను కూడా పెంచింది. భారతీయ రైల్వే ఏర్పాటు చేసిన 17 ప్రత్యేక రైళ్లు పాట్నా, లక్నో, దర్భంగా, మనసి తరువాయి 2లో



## గిన్నిస్‌కెక్కిన అయోధ్య 'దీపోత్సవం'

### మంత్రముగ్ధులను చేసిన లేజర్ షో..!

దీపావళి పండుగ వేళ శ్రీరాముడు కొలువైన అయోధ్యలో దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు 26 లక్షలకు పైగా దివ్వెలను వెలిగించారు. ఇంత భారీ మొత్తంలో దీపాలను వెలిగించడం భారీ జనసందోహంతో హారతి కార్యక్రమం నిర్వహించడం ద్వారా రెండు ప్రపంచ రికార్డులు ఈ పవిత్ర నగరానికి దాసోహమయ్యాయి. భక్తిపారవశ్యంతో చేపట్టిన ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించిన గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఫిదా అయిపోయారు.




## నక్సల్స్‌రహిత జిల్లాలకు మహర్ధశ

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ పడుతుందని ఆయన అన్నారు. గత మూడు రోజుల్లోనే మూడు వందల మంది నక్సల్స్ లొంగిపోయారని, అందులో తెలుగు వారు ఎక్కువ మంది ఉన్నారని ఆయన ఆదివారం అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. పదేళ్ళ క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్స్ ప్రభావిత జిల్లాలు, ఇప్పుడు 11కు తగ్గాయని అన్నారు. అవి కూడా నక్సల్స్ రహిత జిల్లాలుగా మారుతాయని, వాటికీ మహర్ధశ పడుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమొందించాలని కేంద్రం పట్టుదలగా ఉందని ఆయన వివరించారు. 'ఆపరేషన్ కగార్'తో సత్ఫలితాలు వస్తున్నాయని

## చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం..!

### ఇస్రోకు కీలక సమాచారం పంపిన చంద్రయాన్-2..!



న్యూఢిల్లీ : చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-2.. తాజాగా మరో కొత్త సమాచారాన్ని పంపింది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని గురించింది. ఈ విషయాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. చంద్రుని ఎక్సోస్ఫియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయ పడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడించింది. చంద్రయాన్-2 లోని సాంకేతిక పరికరం అయిన ఛేస్-2 సూర్యుడి నుంచి వెలువడే కరోనల్ మాస్ ఎజెక్షన్ చంద్రుడి ఎక్సోస్ఫియర్‌పై ప్రభావాన్ని పరిశీలించింది. ఈ భారీ సౌర తుఫాను చంద్రుడిని తాకిన సమయంలో చంద్రుని పగటిపూట ఎక్సోస్ఫియర్‌లో మొత్తం పీడనం అకస్మాత్తుగా పెరిగిందని చంద్రయాన్-2 డేటా తెలిపింది. వాతావరణంలోని అణువులు, వాటి సాంద్రత పది రెట్లు ఎక్కువ పెరిగిందని ఛేస్-2 నమోదు చేసిందని ఇస్రో పేర్కొంది. తరువాయి 2లో

# గత ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణం ధరణి చట్టమే

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టం కొంత మంది దొరలకే చుట్టంగా మారిందన్న రేవంత్ రెడ్డి.. అందుకే ప్రతీ ఒక్క సర్వేయర్ బాధ్యతగా పని చేయాలంటూ సీఎం సూచించారు. 'ధరణి భూతాన్ని పెంచి పోషించి భూమిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనుకున్న దొరలకు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. అధికారంలోకి వచ్చాక ధరణి దరిద్రాన్ని వదిలిస్తామని ఆనాడు మేం మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ధరణి భూతం నుంచి విముక్తి కల్పించాం. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఆ దిశగా ముందుకెళ్లేందుకు మీ సహకారం ఉండాలి. రైతే దేశానికి వెన్నెముక.. అలాంటి రైతుకు అండగా ఉండండి. తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి' అని సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఎంపికైన సర్వేయర్లకు దిశానిర్దేశం చేశారు.

## పండుగ ప్రయాణికుల కోసం
# నార్త్ రైల్వే 17 ప్రత్యేక రైళ్లు

ధన్‌బాద్, భాగల్‌పూర్, సీతామర్హి, హౌరా, పాటలీపుత్ర, హసన్‌పూర్ రోడ్, దానాపూర్, గయ, ప్రయాగ్‌రాజ్ వంటి కీలక నగరాలకు రాకపోకలు సాగించనున్నాయి. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నడుపుతున్న ఈ ప్రత్యేక రైళ్లలో రిజర్వేషన్‌తోనే ప్రయాణించాల్సి ఉంటుంది. కాగా, ప్రత్యేక రైళ్లలో ప్రయాణానికి ముందు రైళ్ల టైమింగ్, ఎక్కడెక్కడ ఆగుతాయో వెరిఫై చేసుకోవాలని ఇండియన్ రైల్వే సూచించింది. 139 నుంచి అప్డేట్ సమాచారం తెలుసుకోవచ్చని, అఫీషియల్ ఇండియన్ రైల్వే ఎంక్వయిరీ వెబ్‌సైట్ www.enquiry.indianrail.gov.in. లోనూ సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొంది.

# చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం..!

ఈ సంఘటన 10 మే 2024న జరిగింది. ఈ సమయంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్ల ప్రభావం చంద్రుడిపై పడినట్లుగా ఇస్రో పేర్కొంది. చంద్రుడికి భూమిలా అయస్కాంత క్షేత్రం, దట్టమైన వాతావరణం లేనందున ఈ కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల వెలువడిన కణాలు నేరుగా చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టినట్లుగా పేర్కొంది. ఈ కణాల ప్రభావం వల్ల చంద్రుని ఉపరితలం నుంచి పెద్ద సంఖ్యలో అణువులు ఎక్సోస్పియర్‌లోకి వెళ్లాయని.. దాంతో అత్యంత సన్నని పొర ప్రతికూలంగా ప్రభావితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సూర్యుడి నుంచి వచ్చే శక్తి, పేలుడు అయిన కరోనల్ మాస్ ఎజెక్షన్‌లు (%జవీజుం%) చంద్రుడి వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చంద్రయాన్-2 మొదటిసారిగా శాస్త్రీయంగా పరిశీలించిందని చెప్పింది. ఇది చంద్రుడి ఎక్సోస్పియర్‌ను బాగా అర్థం చేసుకునేందుకు, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణాన్ని అధ్యయనం చేసేందుకు ఉపకరిస్తుందని ఇస్రో తెలిపింది. చంద్రయాన్-2 మిషన్‌ను జూలై 22, 2019న శ్రీహరికోట నుంచి %+ూాం-వీ×××-వీ%1 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ మిషన్ ఎనిమిది శాస్త్రీయ పరికరాలను మోసుకెళ్లి 20 ఆగస్టు 2019న చంద్ర కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. విక్రమ్ ల్యాండర్‌తో 7 సెప్టెంబర్ 2019న సంబంధాలు కోల్పోయినప్పటికీ.. ఆర్బిటర్ ఇప్పటికీ 100 కి.మీ %ఞ% 100 కి.మీ చంద్ర కక్ష్యలో తిరుగుతూనే ఉన్నది. ఎప్పటికప్పుడు డేటాను సేకరించి ఇస్రోకు పంపుతుంది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. భవిష్యత్‌లో చంద్రుడిపైకి పరిశోధనా కేంద్రాలను, మానవ ఆవాసాలను ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్లు పెద్ద సవాల్‌గా నిలిచే అవకావం ఉందని.. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాల్సి ఉంటుందని ఇస్రో పేర్కొంది.

# గిన్నిస్‌కెక్కిన అయోధ్య 'దీపోత్సవం'

మెగా దీపోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గిన్నిస్ సర్టిఫికెట్లు అందజేశారు. చోటీ దివాలీని పురస్కరించుకొని.. సరయూ నది ఒడ్డున ఒడిశా పర్యాటక శాఖ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా దీపోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా 2,6,17,215 దీపాలను వెలిగించారు. అంతేకాదు హారతి కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొనడం కూడా గిన్నిస్ బుక్ రికార్డులో నమోదైంది. అనంతరం రాముడు నిర్యాణం పొందినటుగా చరిత్ర చెబుతున్న రామ్ కీ పైడీ వద్ద 'లేజర్ లైట్ షో' నిర్వహించారు. దీపాల వెలుగులకు, లేజర్ కిరణాల జిలుగులు తోడవ్వడంతో సరయూ నదీ తీరమంతా.. వెలుగుల తోరణంలా జిగేల్‌మంది. అంతేకాదు 'రామ్‌లీలా' నాటకం ప్రదర్శన కూడా ఆహూతులను మంత్రముగ్ధులను చేసింది.

# ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఫైరయ్యారు. ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో బుల్డోజర్ రాజ్యం వచ్చిందని.. రాష్ట్రంలో పాలనపరమైన వైఫల్యం కొనసాగుతున్నదని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాలంటేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా...? అని నిలదీశారు. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని అన్నారు. బడా నేతల ఇళ్లు కూల్చడానికి హైడ్రాకు దారి దొరకట్లేదని, పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూలుస్తున్నారని ఆరోపించారు. పెద్దల ఇళ్ల చిరునామాలు హైడ్రాకు తెలియదు అని, పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారు లేరని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. %శాశ్రీంశీ =ముం% - కనుమరుగవుతున్న బీఆర్ఎస్.. ఎమ్మెల్సీ అద్దంకి కీలక వ్యాఖ్యలు %ూాంజవతీఅంవఎవత్% కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్య పరిపాలన అని పేర్కొన్నారు. ప్రజలకు పనికొచ్చే ఒక్క కార్యక్రమం చేపట్టకుండా కేవలం ప్రచారం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలను పూర్తిగా మోసం చేసిందని అన్నారు. ఎలాంటి హోంవర్క్ లేకుండా రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని, చివరికి కాంగ్రెస్ పార్టీ మోసాన్ని కోర్టు ఎండగట్టిందని పేర్కొన్నారు. నిజంగానే బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, వారి ఎంపీలు తెలంగాణ గల్లీలో దొంగ పోరాటం చేయకుండా ఢిల్లీలో తమ అధిష్టానం పైన ఒత్తిడి తీసుకువచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టేలా ప్రయత్నం చేయాలని సవాలు విసిరారు. చేయాల్సిన చోట పని చేయకుండా బీసీలను మోసం చేసే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణలో నాటకాలు ఆడుతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రెండు జాతీయ పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగ సవరణ తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని చెప్పారు. తమకు ఉన్న రాజ్యసభ ఎంపీల ద్వారా పార్లమెంటులో పూర్తి మద్దతు అందిస్తామని అన్నారు.

## ఇంతకు ముందు లెక్క ఉండదు..
# అందరి లెక్కలు తేలుస్తాం

నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులోనే ఉందని.. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా వాటిని ముట్టుకోవడం లేదని.. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లడం లేదని.. పెద్ద ఇండ్ల అడ్రస్‌లు కూడా హైడ్రాకు తెలియదంటూ సెటైర్లు వేశారు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారే లేరని భావిస్తున్నారన్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారని.. రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నేనన్నారు. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశామని.. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్ వచ్చాక రద్దు చేశారని.. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఆ పని చేశారని విమర్శించారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారని.. భూములు చూపిస్తే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి తాను బంపర్ ఆఫర్ ఇస్తున్న.. భూములు ఎక్కడున్నాయో చూపించాలని.. కంపెనీలు, భవనాలు నావేనని చెబుతా రెండేకు ..గా జల్లెడ పడుతున్నారన్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలుతాయని చెప్పారని.. మళ్లీ దీపావళి వచ్చిందంటూ చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకువెళ్లామని.. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెడుతున్నారని.. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# జేఈఈ మెయిన్ పరీక్షల తేదీలను ప్రకటించిన ఎన్‌టీఏ..!

అయితే, పరీక్షలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నది. వచ్చే ఏడాది ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశం కల్పించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పలు చర్యలు తీసుకుంది. పరీక్షకు భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో ఎగ్జామ్స్ నగరాల సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టింది. అభ్యర్థులు ఎక్కువగా దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా కేంద్రాలను పెంచబోతున్నది. దివ్యాంగులైన అభ్యర్థుల పరీక్షను సౌకర్యవంతంగా రాసేందుకు అవసరాలను తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇదిలా ఉండగా.. జేఈఈ పరీక్షను సజావుగా నిర్వహించడంలో భాగంగా అర్హత కలిగిన అభ్యర్థులంతా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకొనే ముందుగానే అవసరమైన అన్ని పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలని ఎన్‌టీఏ సూచించింది. దాంతో దరఖాస్తుల ప్రక్రియ, తదుపరి దశల్లో ఎదురయ్యే ఇబ్బందులను తొలగిపోతాయని.. దరఖాస్తుల తిరస్కరణతో పాటు పలు సమస్యలు ఉత్పన్నం కావని చెప్పింది. ఆధార్‌లో అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, లింగం, ఫొటో, చిరునామా సరిచూసుకోవాలని.. ఆధార్‌లో ఏవైనా మార్పులుంటే ఉడాయ్ మార్గదర్శకాలు పాటించాలని చెప్పింది. ఆధార్‌లో పేరు, పుట్టిన తేదీ (10వ తరగతి సర్టిఫికెట్) సరిగా ఉండేలా అప్‌డేట్ చేసుకోవాలి. అలాగే, తాజా ఫొటో, చిరునామా, తండ్రి పేరు ఇలా అన్ని వివరాలు మీ కార్డులో అప్‌డేట్ ఉండేలా చూసుకోవాలి. దివ్యాంగులైతే యూడీఐడీ కార్డు చెల్లుబాటు అవుతుందని.. అయితే, రెన్యువల్ చేయించుకొని అప్‌డేట్ చేయించడం తప్పనిసరి పేర్కొంది. కేటగిరీ సర్టిఫికెట్ చెల్లుబాటయ్యేలా చూసుకోవాలని కోరింది. అభ్యర్థులు ఎప్పటికప్పుడు ఎ.ఎ.ఆ.ఇ.అ, యవవఎజుబఅ.శీ.అఅ% అధికారిక వెబ్‌సైట్లను చెక్ చేస్తూ ఉండాలని.. అప్పుడే పరీక్షలకు సంబంధించిన వివరాలన్నీ తెలుసుకోవచ్చని ఎన్‌టీఏ డైరెక్టర్ పేర్కొన్నారు.

# పాలమూరులో కోరలు చాస్తున్న గంజాయి



ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు ముఖ్యంగా పాలమూరు పట్టణంలో గంజాయి కోరలు చాస్తూ బుసలు కొడుతోంది. రోజురోజుకు గంజాయి మత్తు యువతను చిత్తు చేస్తోంది. ఇప్పటి దాక హైదరాబాద్ నగరాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ ముఠాలు ఇప్పుడు పాలమూరుపై కన్నేశాయా? అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఇందుకు ఉదాహరణలు గత నెల రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే గంజాయి మత్తు ఎలా గమ్మత్తుగా యువతను పెడదారులోకి నెడుతుందో ఊహించుకుంటేనే భయం వేస్తోంది. గంజాయిని అరికట్టాల్సిన పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయం లేక పోవడం, ఉదాసీనంగా ఉండడంతో గంజాయి బ్యాచ్‌లు రోజురోజుకు రెచ్చిపోతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సీరియస్ వార్నింగ్‌లు ఇస్తున్నా, ఇక్కడ యువతకు మత్తు అలవాట్లు మాత్రం కావడం లేదనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ది ఉమ్మడి పాలమూరు జిల్లానే కావడం గమనార్హం. ఇద్దరు పెద్దలు ఉన్న జిల్లాలో గంజాయి మాదుపువ్వులు ఆరుకాయలుగా వ్యాపారం దర్జాగా సాగుతుండటంటే పరిస్థితులు ఇక్కడ ఏంత అధ్వానంగా ఉన్నాయో ఊహించుకోవచ్చు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీంలు కళ్లు గప్పి నిఘా వేయడంలో విఫలం అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. %శాశ్రీంశీ =ముం% - రాజ్యాంగబద్దంగా రిజర్వేషన్ల పెంపు %ూాంజవతీఅంవఎవత్% జిల్లా కేంద్రంలో తిష్ట వేసిన ముఠాలు ముఖ్యంగా జిల్లా కేంద్రంలో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతోంది. పోలీసులు, నిఘా నేత్రాల కళ్లుగప్పి ఈ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోంది. సాయంత్రం ఆరు గంటల నుంచి తెల్లార్లు ఈ దందా కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో వన్‌టౌన్, బండ్లగేరి, మినీ ట్యాంక్ బండ్, మోటార్ లైన్, వీరన్నపేట, రైల్వేస్టేషన్ రోడ్, ప్రేమ్‌నగర్, మర్లు, రూరల్ ప్రాంతాల్లోనూ విక్రయాలు రహస్యంగా జరుగుతున్నాయి. ఆరు గ్రాముల గంజాయి ప్యాకెట్ ధర రూ. 400 నుంచి రూ. 500 దాక విక్రయిస్తున్నారు. వీటి విక్రయాల వెనుక హైదరాబాద్ ముఠాల హస్తం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ముఠా ఇక్కడి కొన్ని ముఠాలతో చేతులు కలిపి ఈ వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోకి గద్వాల జిల్లా మీదుగా కర్ణాటక, నారాయణపేట మీదుగా మహారాష్ట్ర నుంచి, ఇటు హైదరాబాద్ నుంచి, నల్లమల్ల నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలకు సరఫరా అవుతోంది. ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలు కూడా ఇప్పుడు గంజాయి మత్తులో జోలపాటగా మారింది. %శాశ్రీంశీ =ముం% - మందే ముందు.. ఆదే పసందు! మాట్లాడితే దావత్: గంజాయికి అలవాటు పడిన యువత మత్తులో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. మత్తులో వారు ఏమి చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ప్రధానంగా 20 నుంచి 30 ఏళ్ల మధ్యన ఉన్న యువతనే ఈ గంజాయికి బానిసలుగా మారుతున్నారు. ముఖ్యంగా పేద కాలనీల్లోని పేద యువతనే దీని మత్తుకు చిత్తు అవుతున్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గంజాయి బ్యాచ్ చేసి దాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న సాయిచరణ్ గత నెల 16వ తేదీ వన్‌టౌన్ నుంచి బండ్లగేరి మీదుగా రాత్రి వెళ్తున్న సమయంలో బండ్లగేరి దగ్గర ఉన్న 7 మంది అడ్డగించారు. అప్పటికే గంజాయి సేవించిన ఆ బ్యాచ్ లో ఉన్న కొందరు సాయిచరణ్‌ను డబ్బులు డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో కడుపులో గుద్ది తీవ్ర గాయాలకు గురిచేశారు. ఆసుపత్రిలో చేరిన ఆ యువకుడికి కుడివైపున ఒక అవయవం పూర్తిగా దెబ్బతిందని వైద్యులు చెప్పారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఒక కాలనీలో కొందరు యువత రాత్రి సమయంలో ఇళ్లపై దాడులు చేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. మినీ ట్యాంక్ బండ్, పట్టణ సమీపంలో బైపాస్, రియల్ ఎస్టేట్ వెంచర్లలో ఈ దందా జరగడమే కాకుండా గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయికి అలవాటుపడిన యువత ఇంకా ఎలాంటి అఘాయిత్యాలకైనా పాల్పడే ప్రమాదాలు లేక పోలేదు. %శాశ్రీంశీ =ముం% - సైబరాసురుల సైర విహారం %ూాంజవతీఅంవఎవత్% మచ్చుకు కొన్ని సంఘటనలు: ఇటీవల జడ్చర్ల నియోజకవర్గంలో బాలనగర్ మండల పరిధిలోని గుండేడు నుండి గుడిత్యాల వెళ్లేదారిలో ఉన్న కిరాణ షాపులో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిపై దాడులు చేసి లక్ష విలువ చేసే 1.2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విక్రయాలు జరుపుతున్న కిషన్, నేనావత్ కృష్ణ, అతని భార్య లాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహబూబ్‌నగర్ పరిధిలోని మయూరి పార్క్ దగ్గర గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే ఇటీవల నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, రూ. 5 వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఊట్కూర్ మండల పరిధిలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే గద్వాల జిల్లాలో మహారాష్ట్ర నుంచి గద్వాలకు తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. వనపర్తి జిల్లాలో ఏకంగా 2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇలా గడచిన 6 నెలల వ్యవధిలోనే నాలుగు కేసులు నమోదు అయ్యాయి. అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత ఏడాదిలో 22 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 19 కేసులు నమోదు అయ్యాయి. ఇవి కేవలం గంజాయి పట్టుబడిన మాత్రమే. అయితే పట్టుబడకుండా రహస్యంగా ఈ గంజాయి అమ్ముతున్న చీకటి దందా పెద్దగానే జరుగుతున్నట్లు సమాచారం. %శాశ్రీంశీ =ముం% - సమభావనను పెంపొందించే దీపావళి చట్టం ఏమి చెబుతోంది?: గంజాయి, డ్రగ్స్ విక్రయించినా, తాగినా చట్టం ప్రకారం శిక్షార్హులే. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ యాక్ట్ (ఎన్‌డీపీఎస్) 1985 ప్రకారం పది సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు జైలుశిక్ష, జరిమానాలు విధించే అవకాశం ఉంది. ఈ కేసు కింద పోలీసులు నమోదు చేస్తే తాను నేరం చేయలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ కేసులో బెయిల్ రావడం చాలా కష్టం. కొందరు తెలిసో తెలియకనో ఈ గంజాయి వలలో చిక్కుకొని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఒక్కసారి గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పట్టుబడితే ఇక జైలు జీవితం గడపాల్సిందే. ఇక గంజాయి, డ్రగ్స్ సేవించే వారికి కూడా చట్టంలో కఠినంగా ఉన్నాయి. సేవిస్తే రక్తనమూనాలో ఆ ఆనవాళ్లు 48 గంటల పాటు ఉంటుంది. గంజాయి తాగినట్లు పోలీసుల వద్ద ఉన్న కిట్లలో నమోదైతే కేసులు నమోదు చేస్తారు. బెయిల్ అంత త్వరగా రావడం కష్టమే. ఇక నేరం రుజువైతే ఏడాది జైలు శిక్ష, జరిమానాలు కూడా విధించే అవకాశాలు ఉన్నాయి.

# దేశ భద్రతకు ముప్పు కలిగిస్తే ఊరుకోం..

అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయని స్పష్టం చేశారు. వీరిపై కఠిన లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. తప్పువైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

# టీటీడీ ట్రస్టులో బంజారాలకు అవకాశం కల్పించాలి

తిరుమల వేంకటేశ్వర స్వామిని బంజారా సంఘం నేతలు, ఎంపీలు ఈటల రాజేందర్, బలరాం నాయక్, తెలంగాణ డిప్యూటీ స్పీకర్ జాతోత్ రామచందర్ నాయక్, మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ మాట్లాడారు.

# నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ

ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నక్సల్స్ ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. హింస ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమైందని ఆయన తెలిపారు. త్వరలోనే దేశంలో నక్సల్స్ రహిత జిల్లాలుగా మారుతాయని ఆయన చెప్పారు. ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. నక్సల్స్ కారణంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆయన చెప్పారు. నక్సల్స్ రహిత జిల్లాలుగా మారడంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# బాంబు బెదిరింపు, ప్రతికూల వాతావరణం..

**ఇండిగో విమానాన్ని దారి మళ్లించిన అధికారులు**

దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానంకు ముందుగా బాంబు బెదిరింపు వచ్చింది. ఆ తర్వాత ల్యాండింగ్ సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురైంది. దాంతో అధికారులు ఆ విమానాన్ని దారిమళ్లించారు. ఆదివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి మంగళూరుకు వెళ్లాల్సిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు సందేశం ఉండటాన్ని ప్రయాణికులు గుర్తించారు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అది ఆకతాయిల బెదిరింపుగా అధికారులు ధ్రువీకరించారు. ఆ తర్వాత విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:25 గంటలకు బయలుదేరాల్సిన విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. మంగళూరు ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసే సమయంలో ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడి అధికారులు విమానం ల్యాండింగ్‌కు అనుమతించలేదు. దాంతో విమానాన్ని బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. బెంగళూరులో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ విమానంలో ప్రయాణికులు, సిబ్బంది సహా మొత్తం 169 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు కలిగిన అంతరాయానికి తాము చింతిస్తున్నామని ఇండిగో ఎయిర్‌లైన్స్ పేర్కొంది. ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది. బాంబు బెదిరింపు ఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఇండిగో పేర్కొంది.



# డిగ్రీలో తొక్కుడు బిళ్ల.. ఏకబిగిన 5 గంటలు తరగతులు..

**వాష్‌రూమ్ బ్రేక్ 2 నిమిషాలే!**

**స్కూల్ తరహాలో టైమ్ టేబుల్**

**విఫల ప్రయోగంగా 'లెక్చర్‌హాల్'**

**విద్యార్థులకు వాష్‌రూమ్ బ్రేక్ విరామం రెండే నిమిషాలు**

**పలువురు స్టూడెంట్స్ ఇంటిబాట**



హైదరాబాద్ : డిగ్రీ చదువుతున్న విద్యార్థినులను తొక్కుడు బిళ్ల, ఏడుగంటల ఆటలు ఆడుకోవాలని కాలేజ్ యాజమాన్యం టైంటేబుల్ వేస్తే ఎలా ఉంటుంది? ఇలాంటి ఘనకార్యమే చేసింది ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీల సొసైటీ! అంతేకుండా గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉండే టైంటేబుల్‌నే గురుకుల డిగ్రీ కాలేజీలకు (%+ఒతీఎఱశ్రీఱవ%) కూడా నిర్దేశించింది రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఏకబిగిన క్లాసులు నిర్వహిస్తూ, మధ్యలో ఒకే ఒక్కసారి వాష్‌రూం వెళ్లడానికి కేవలం రెండంటే రెండు నిమిషాల బ్రేక్‌తో టైంటేబుల్ రూపొందించింది. దీంతో అక్కడ చదువుకోలేక విద్యార్థినులు ఇంటిబాట పడుతున్నారు. దళిత బాలికలను ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించేందుకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో 30 గురుకుల డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేసింది. ఆయా కాలేజీల్లో దాదాపు 840 మంది విద్యార్థినులు చదువుకోవాల్సి ఉన్నది. కానీ, కాంగ్రెస్ సర్కారు విధానాల ఫలితంగా చాలా డిగ్రీ కాలేజీల్లో అందులో సగానికి కంటే తక్కువగానే విద్యార్థినులున్నట్టు తెలుస్తున్నది. అందుకు సొసైటీ ఉన్నతాధికారులు ఇష్టారీతిన నిర్ణయించిన టైంటేబుల్ షెడ్యూలే ప్రధాన కారణమని చర్చించుకుంటున్నారు. ఏకబిగిన 5 గంటలు తరగతులు.. 2 నిమిషాల వాష్‌రూమ్ బ్రేక్.. గురుకుల డిగ్రీ కాలేజీల టైంటేబుల్ ఉదయం 8 గంటలకే ప్రారంభమవుతుంది. ఉదయం 8.45 గంటల వరకు రెగ్యులర్ సిలబస్‌కు సంబంధించి ప్రిపరేటరీ టెస్టును నిర్వహిస్తారు. ఏకబిగిన 5 గంటలపాటు తరగతులను నిర్వహిస్తున్నారు. మధ్యలో ఉదయం 10.30 గంటల నుంచి ఉదయం 10.32 గంటల వరకు అంటే కేవలం 2 నిమిషాలు వాటర్/వాష్‌రూం బ్రేక్ ఇస్తున్నారు. దీంతో విద్యార్థినుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అనేకమంది ఒత్తిడికి లోనవడంతోపాటు అనారోగ్యాల పాలవుతున్నారు. లంచ్ తరువాత మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పోటీ పరీక్షలకు కోచింగ్ అని చెప్పినా ప్రత్యేక ఫ్యాకల్టీని నియమించలేదు. ఇక్కడ బ్రేక్ కూడా 2 నిమిషాలే. ఇదిలా ఉంటే ఆ తరువాత 5 గంటల వరకు విద్యార్థినులతో ఏడుగంటలు, తొక్కుడు బిళ్ల తదితర ఆటలు ఆడించాలని ఆదేశించారు. టైంటేబుల్‌పై విద్యార్థినులు, లెక్చరర్లు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

**మూసివేత కోసమే సర్కారు కుట్ర..!**

కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే నిరుడు ఎస్సీ గురుకుల సొసైటీలో 12కుపైగా ఇంటర్ కాలేజీలను మూసేసింది. అనేక గ్రూపులను కుదించింది. ప్రత్యేక గురుకులాలను, ఒకేషనల్ గురుకులాలను రద్దుచేసింది. తాజాగా గురుకుల డిగ్రీ కాలేజీల మూసివేతకు రంగం సిద్ధంచేసినట్టు తెలుస్తున్నది. అందులో భాగంగానే ఇష్టారీతిన నిర్ణయాలను తీసుకుంటున్నదని సొసైటీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే పలు కాలేజీలను విలీనం చేసింది. గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడం.. సాయుధ దళాలకు మార్గదర్శకత్వం వహించేలా, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఉదాత్త లక్ష్యంతో కేసీఆర్ ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో 2018 సంవత్సరంలో రెసిడెన్షియల్ ఆర్మ్‌ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌ను ఏర్పాటుచేశారు. నాటి నుంచి సంస్థ సాయుధ దళాల కోసం బాలికలకు ఒక సమగ్రమైన, మూడేండ్లపాటు అకాడమిక్, రక్షణకు సంబంధించిన అంశాలపై శిక్షణ అందిస్తున్నది. ఏటా కళాశాలలో చేరిన 150 మంది మహిళా క్యాడెట్లు ఆర్ట్స్, సైన్స్, కామర్స్‌లో బ్యాచిలర్ డిగ్రీలను అభ్యసించడంతోపాటు నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షకు సైతం సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భవన యాజమానితో అగ్రిమెంట్ చేసుకోకుండా కాలేజీని అక్కడి నుంచి ఘట్‌కేసర్ దగ్గర లోని అవుషాపూర్‌కు తరలించింది.

**అవగాహనలేని వారికి బాధ్యతలు**

డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ఒకరిని నియమించాలంటే యూజీసీ గైడ్ లైన్స్ ప్రకారం 15 ఏండ్ల టీచింగ్ అనుభవం, పీహెచ్‌డీ, సమర్పించిన రీసెర్చ్ పత్రాలు తదితర అకడమిక్ ఫర్మార్మెన్స్ ఇండెక్స్ పరిశీలించాల్సి ఉంటుంది. ఇదే యూజీసీ గైడ్‌లైన్స్‌నే పాటించాలని అన్ని సొసైటీలకు తెలంగాణ ప్రభుత్వం 2019లో జీవో 15ను విడుదల చేసింది. కానీ, ఎలాంటి అనుభవం లేని వారికే ఏకంగా డిగ్రీ కాలేజీల ఇన్‌చార్జ్ బాధ్యతలను సొసైటీ అప్పగించడం గమనార్హం. సొసైటీ నిబంధనల మేరకు ప్రిన్సిపాల్‌గా మూడేండ్లు అనుభవం ఉన్న వారినే జాయింట్ సెక్రటరీగా నియమించాలి. ఆ నిబంధనలకు పాతరేసి, సీనియర్లను పక్కనపెట్టి ప్రధాన కార్యాలయంలో సుదీర్ఘకాలంపాటు పాగావేసిన ఒకరికి జాయింట్ సెక్రటరీగా నియమించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్ల మృతి**

మంచిర్యాల : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విష్ణేష్‌కు.. ప్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విష్ణేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విష్ణేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.ఈ వార్త తెలియడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

# బిసి రిజర్వేషన్లకేదీ శాస్త్రీయ పరిష్కారం?

ఇటీవల సామాజిక న్యాయంపైన తెలంగాణ రాష్ట్రంలో చర్చ జరుగుతున్నది. ఇప్పుడు ఇది బిసి రిజర్వేషన్లతో ముడిపడిన అంశంగా మారింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో స్పష్టం చేసింది. దీని కనుగుణంగా 42% విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో తీర్మానించి గవర్నర్ ఆమోదానికి పంపారు. ఇది రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉండడంతో ప్రత్యేకంగా జిఒ తీసుకువచ్చారు. ఈ జిఒను ఇటీవల కొందరు కోర్టులో సవాల్ చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్ జిఒపై హైకోర్టు స్టే విధించింది. మరోవైపు సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా నిలువగా, మిగతా రాజకీయ పార్టీలు సైతం మొసలికన్నీరు కారుస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు అయినప్పటికీ బిసిలు ఇంకా తమకు దక్కాల్సిన న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందని బిసి సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులు సంపూర్ణంగా దక్కడం లేదని, బిసిల జనాభాకు అనుగుణంగా వారికి రిజర్వేషన్లు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో అగ్రకులాలు అదనపు హక్కుల పొందుతుండగా, బిసిలు హక్కులు కోల్పోతున్నారు. ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ వివక్ష అనుభవిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో డా. బిఆర్ అంబేద్కర్ సోషల్ సైన్స్ యూనివర్శిటీ వారు 2023లో చేసిన ఒక అంతర్గత సర్వే ఒబిసిల కుల వివక్ష ఏ స్థాయిలో ఉన్నదో స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల గ్రామీణ కుటుంబాలను సర్వే చేశారు. ఇందులో 5.578 ఒబిసిల కుటుంబాలు (దాదాపు 56%)ఇండ్లవద్ద నుంచి అగ్రకులాలు వెళ్తుంటే మంచంలో నుంచి లేచి నిలబడుతున్నారని పేర్కొన్నది. 3,763 కుటుంబాలతో కలిసి భోజనం చేసేందుకు ఇతర కులాల వాళ్లు అంగీకరించరని వివరించింది. కులాన్ని కారణంగా చూపుతూ 3,238 మంది ఒబిసిల ఇంటికి పూజలు చేసేందుకు పూజారులురాకుండా అస్పృశ్యత పాటిస్తున్నారని వివరించింది. %ూాశ్రీంశీ =ఝుం% – రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల పెంపు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారతే దీనికి పరిష్కారం. ఈ క్రమంలో కులగణన, రిజర్వేషన్ల పెంపు వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చే 75 వసంతాలు పూర్తయినప్పటికీ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ప్రతి పార్టీకి కూడా వెనకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పినలో చిత్తశుద్ధి లేదు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు. ఇప్పుడు బిసి రిజర్వేషన్ అంశం కూడా దీనికి నిదర్శనమే. కోర్టులు బిసి రిజర్వేషన్‌పై ఆంక్షలు విధించడంతో తెలంగాణలో అక్టోబర్ 18న బిసి రిజర్వేషన్ సాధనకు బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో బంద్ ప్రకటించారు. దీనికి మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ బంద్‌కు మద్దతు పలికాయి. బిసిలకు రిజర్వేషన్ విషయంలో పార్టీల బంద్ ఎవరిపైన? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మందే ముందు.. అదే పసందు! బిసి ఐకాస బంద్‌కు బిఆర్ఎస్ పూర్తిగా మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ బిసి రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేదని ఆరోపిస్తుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల సాధనకై బంద్‌కు మద్దతిచ్చింది. బిసి ఐకాస కలిసి పని చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ అంశంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని బిజెపి విమర్శిస్తోంది. ఇక చివరగా కాంగ్రెస్ పార్టీ కూడా ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిసి రిజర్వేషన్లు బిజెపి బిఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం వల్లే నిలిచిపోయిందని ఆరోపించింది. మొత్తంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పర విమర్శలతో బిసిల హక్కుల పేరుతో రాజకీయ ఆరోపణల యుద్ధరంగంగా మారింది. అసలు బిసి రిజర్వేషన్‌కు చట్టపరమైన పరిష్కారం చూపకుండానే బంద్‌కు మద్దతు ఇవ్వడం వల్ల ఉపయోగం ఏంటి? పొలిటికల్ మైలేజ్ కోసం రాజకీయ పార్టీల ప్రయాణం సాగుతుందని అనిపిస్తుంది. %ూాశ్రీంశీ =ఝుం% – సైబరాసురుల స్వైర విహారం చిత్తశుద్ధి కనబడడం లేదు. రిజర్వేషన్ విషయంలో భారత రాజ్యాంగంలో ఆంక్షలు విధించలేదు. కోర్టుల ద్వారా 50% పరిమితిని విధించారు. ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు తలుచుకుంటే ఈ పరిమితిని తొలగించలేమా? అసలు అడ్డుకునేది ఎవరు? న్యాయ స్థానాలా? న్యాయ బద్ధత లేని విధానాలా? ఆలోచన చేయాలి. 1980 సంవత్సరంలో మండల్ కమిషన్ ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. వీటి అమలుకై ఢిల్లీ బోట్స్ క్లబ్ ముందు 48 రోజుల పాటు ధర్నా చేశాడు. కాన్షీరాం బిసి రిజర్వేషన్ ఉద్యమం దేశంలో విప్లవానికి కారణమైనది. విప్లవం అంటే రేషన్ కార్డు, పెన్షన్ కోసం వంటి సంక్షేమ పథకాల కోసం ఉద్యమాలు, ధర్నాలు చేయడం కాదు. వేల సంవత్సరాల నుంచి దోపిడీ చేస్తున్న అగ్రకులాలు మాకు న్యాయం కావాలని రోడ్లపైకి రావడమే విప్లవం. ఇదీ భారతదేశ చరిత్రలో రెండు సందర్భాల్లో జరిగింది. మొదటిది రాజ్యాంగం అమలైన తరువాత, అగ్రకులాలు అదనపు హక్కులు కోల్పోతున్నామని ఎన్‌డి తివారి నాయకత్వంలో వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చి రాజ్యాంగాన్ని కాల్చి ధర్నా చేశారు. రెండోది 1990లో మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా రోడ్లపైన ధర్నా చేస్తూ న్యాయాన్ని అభ్యర్థించారు. ఇలాంటి అనివార్యతను సృష్టించిన అధినాయకుడు కాన్షీరాం. ఇప్పుడు మనం కూడా ఆ సందర్భాలు సృష్టించి బిసి రిజర్వేషన్ల సాధనలో విప్లవం సృష్టించాలి. ఆ దిశగా ప్రయత్నాలు జరగాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఉమ్మడి ఎపి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, బాలరాజుగౌడ్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజు నాయకత్వంలో బిసి రిజర్వేషన్ల సాధన సమితి ఏర్పాటు అయ్యింది. ఈ సమితి బిసి కేటగిరీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, తమిళనాడు తరహాలో వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నది. ఇది బిసి రిజర్వేషన్లకు శాస్త్రీయ పరిష్కారంగా నిలుస్తున్నాయి. ఈ రిజర్వేషన్లను విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అమలు చేయాలని పటిష్టమైన ఉద్యమం చేపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఇతర బిసి సంఘాలు వీరికి తోడైతే బిసిలకు సామాజిక న్యాయం దక్కుతుంది.

# సైబరాసురుల స్వైర విహారం

సైబర్ నేరాలు విచ్చలవిడిగా సాగుతుండడం, లక్షలు, కోట్ల రూపాయలు దోపిడీ కావడం ప్రభుత్వానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు తీరని సమస్యగా పరిణమిస్తోంది. అనేక రూపాల్లో ఇవి చాపకిందనీరులా సాగుతున్నాయి. అంతా జరిగిపోయాకనే బాధితులకు వీటి మోసం బయటపడుతోంది. ఈ పరిణామాలకు కొందరు బాధితులు ఆర్థికంగా, మానసికంగా కృశించి వ్యాధిగ్రస్థులు కావడమేకాక, కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు జరిగాయి. ఇటీవల కొన్ని నెలలుగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ నేరాలు బాధితులను భయకంపితులు చేస్తున్నాయి. ఇడి, సిబిఐ, ఆర్‌బిఐ సంస్థల పేర్లనే కాదు చివరికి సుప్రీం కోర్టు పేరు చెప్పి కూడా నకిలీ అరెస్టు వారెంట్లు బాధితులకు పంపుతున్నారు. ఈ సమస్యపై సుప్రీం కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుమోటోగా తీసుకున్న ఓ డిజిటల్ అరెస్టు కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సిబిఐలకు తమ స్పందన తెలపాలని ఆదేశించింది. హర్యానా లోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌కి సైబర్ నేరగాళ్ల బెదిరింపులపై ఫిర్యాదు చేసింది. తనను 'డిజిటల్ అరెస్టు' చేయాల్సిందిగా సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినట్టు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారని ఆమె పేర్కొంది. రూ. కోటి ఇస్తే ఈ అరెస్టు నుంచి బయటపడవచ్చని బెదిరించారని వివరించింది. సాక్షాత్తు సుప్రీం కోర్టే ఆదేశాలు జారీ చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి నేరగాళ్లు బెదిరిస్తుండడం సుప్రీంకోర్టు ధర్మాసనానికి మింగుడు పడడం లేదు. శుక్రవారం (17.10. 2025) దీనిపై ధర్మాసనం విచారణ నిర్వహించడం గమనార్హం. దీనివల్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని ధర్మాసనం ఆందోళన వెలిబుచ్చింది. ఇవి సాధారణ మోసాలుగా భావించకూడదని, వీటిని బయటపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. ఈ ఏడాది జూన్‌లో డిజిటల్ పేమెంట్స్ అవార్డ్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిజిటల్ అరెస్టుల మోసాలను అరికట్టేందుకు సరైన పరిష్కారాలతో ముందుకు రావాలని ఫిన్‌టెక్, స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ వృద్ధురాలిని మోసగించి రూ. 35 లక్షలు కాజేసిన సంఘటనపై శుక్రవారం (అక్టోబర్ 17) సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు అందడం గమనార్హం. లండన్ ఎయిర్ పోర్టులో మీ అబ్బాయికి ప్రమాదంలో తలకు పెద్ద గాయాలయ్యాయని, ఆస్పత్రిలో చికిత్స కోసం అర్జెంట్‌గా చేర్చాలని నమ్మించి ఆమె దగ్గరనుంచి డాక్టరు పేరుతో ఓ వ్యక్తి రూ. 35.23 లక్షలు కాజేశాడు. ఆమె నేరుగా తన కుమారుడితోనే మాట్లాడడంతో అసలు మోసం బయటపడింది. హైదరాబాద్‌లోనే గత ఏడాది నవంబర్‌లో 48 ఏళ్ల మహిళను లక్ష్యంగా చేసుకుని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి మోసాలకు పాల్పడిన ముఠాలోని కీలక వ్యక్తిని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. పోలీస్ అధికారులుగా నటించి మనీలాండరింగ్‌తో సంబంధాలు ఉన్నాయని, ఆమె ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారు రుణాలు, తదితర వ్యక్తిగత రుణాల నుండి పెద్ద మొత్తంలో డబ్బు పంపాలని ఈ ముఠా ఒత్తిడి తెచ్చింది. ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించి డిజిటల్ అరెస్టుకు పాల్పడ్డారు. చివరకు బాధితురాలి ఫిర్యాదుతో మొత్తం ఐదుగురు నిందితులను సైబర్‌క్రైమ్ యూనిట్ అరెస్టు చేయగలిగింది. ఈ ఏడాది సెప్టెంబరులో హైదరాబాద్ మధురానగర్‌కు చెందిన 76 ఏళ్ల మహిళను బెంగళూరు పోలీసుల వేషంలో నేరగాళ్లు మానవ అక్రమ రవాణా కేసు నమోదైందని బెదిరించారు. సుప్రీం కోర్టు జారీ చేసినట్లు నకిలీ పత్రాలను చూపించి డిజిటల్ అరెస్టు చట్రంలో బంధించారు. దీంతో బాధితురాలు సెప్టెంబర్ 6న తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 6.6 లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాలోకి జమ చేసింది. అంతటితో సైబర్ నేరగాళ్లు ఆగలేదు. డిజిటల్ అరెస్టు పేరుతో వేధించేసరికి ఆమె గుండెపోటుతో మృతి చెందింది. ఆ తరువాత ఈ మోసం కుటుంబీకులకు తెలిసింది. ఈ ఏడాది మార్చిలో ముంబైకి చెందిన 86 ఏళ్ల మహిళ సైబర్ నేరగాళ్ల మోసం వల్లనే ఏకంగా రూ. 20 కోట్లు పోగొట్టుకుంది. ఇంతవరకు దేశంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద డిజిటల్ అరెస్ట్ స్కామ్ ఢిల్లీలో జరిగింది. సౌత్ ఢిల్లీకి చెందిన రిటైర్డ్ బ్యాంకర్ నరేష్ మల్హోత్రా అనే 75 ఏళ్ల వృద్ధుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డాడు. తన ల్యాండ్‌లైన్ నెంబర్ హ్యాక్ అయిందని, ఆధార్ నెంబర్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేశారని బెదిరించారు. ఈ ఖాతాల ద్వారా పుల్వామా కేసులో ఉగ్రవాదులకు రూ. 1300 కోట్ల నిధులు సమకూర్చారని, అందుకని ఎన్ఐఎ అరెస్టు తప్పదని బెదిరించారు. ఇడి, సిబిఐ, సుప్రీం కోర్టు పేరులు చెప్పి ఆ వృద్ధుడిని నెలరోజుల పాటు డిజిటల్ అరెస్టు చేసి, రూ. 23 కోట్లు కాజేశారు. దీనిపై పోలీసులు రంగం లోకి దిగి ఈ డబ్బు విదేశాలకు వెళ్లినట్టు గుర్తించారు. ఇందులో రూ. 12.11 కోట్లను సీజ్ చేయగలిగారు. డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కేసులో దేశంలోనే మొట్టమొదటిసారిగా పశ్చిమబెంగాల్‌లో 9 మందికి యావజ్జీవ శిక్షలు విధిస్తూ ఈ ఏడాది జులైలో తీర్పు వెలువడడం సంచలనాత్మకం. పార్థకుమార్ ముఖర్జీ అనే రిటైర్డు సైంటిస్టును ఆర్థిక నేరాల పేరుతో సైబర్ నేరగాళ్లు బెదిరించి, డిజిటల్ అరెస్టు చూపించి ఏకంగా రూ. కోటి గుంజారు. దీనిపై 2024 అక్టోబర్‌లో ఫిర్యాదు అందగా, కేవలం నాలుగున్నర నెలల్లోనే పోలీసులు నిందితులు 13 మందిని పట్టుకోగలగడం విశేషం. వీరిలో తొమ్మిది మందిపై ఫోర్జరీ, కుట్ర తదితర కేసులు నమోదయ్యాయి. వీరికి యావజ్జీవ శిక్షవిధిస్తూ నదియా జిల్లా కల్యాణి కోర్టు తీర్పు చెప్పడం మైలురాయిగా నిలిచిపోయింది. %చీవఒ్‌ కాశీతీఎ% మందే ముందు.. అదే పసందు! %దీఎ – జవశ్రీబస్త్రబంప్త్రశీఝుఅ99 ఎ 19 ాఞ్ 2025 4:00ాబాలీ% 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటికా మాటలాడి అన్యుల మనము నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు' అన్నాడు సుమతీ శతకకారుడు ఎప్పుడో. ఈ మాటను ప్రస్తుత మన రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా అన్వయించుకుంటూ ఉంటారు. అటువంటి రాజకీయ నాయకులలో అందెవేసిన చెయ్యి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది. రాజకీయాల్లో బాగా రాటుదేలిన వ్యక్తి ఆయన. ఒకటా రెండా.. దాదాపు 50 సంవత్సరాలుగా రాజకీయాల్లోనే మునిగి తేలుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం నుండి దిగిపోయాక ఇంకో మాట మాట్లాడితే తప్పులేదని సుమతీ శతకకారుడే చెప్పాడు కదా అనుకుంటారేమో ఆయన. చరిత్ర రీలు వెనక్కు తిప్పితే చంద్రబాబునాయుడు రాజకీయాల్లో 'ఎప్పటికామాటలాడి' అన్నవిధంగా అనేక సందర్భాల్లో, అనేక విషయాల్లో ప్లేటు ఫిరాయించి చెప్పిందొకటి చేసింది ఒకటి అన్నవిధంగా వ్యవహరించిన విషయం జగద్విదితం. %ూాఌజవతీఅంవఎవత్% మిగతా విషయాలు ఎలా ఉన్నా మద్యం విషయంలో ఆయన తీసుకున్న యూటర్న్ గురించి మాట్లాడుకోవాలి. ఎందుకంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మద్యం ఒక పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. 201419 కాలంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం విధానానికి సంబంధించి అక్రమాలు జరిగాయంటూ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసులో ఆయన బెయిల్ పై ఉన్నారు. 2024లో మళ్ళీ అధికారంలోకి రాగానే వైయస్సార్ కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులను, ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొందరు అధికారులను మద్యానికి సంబంధించిన కుంభకోణం జరిగిందనే ఒక కేసు పెట్టి జైలుకు పంపించారు. ఈ రభస ఇలా జరుగుతున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ లో పెద్దయెత్తున కల్తీ మద్యం చలామణిలో ఉన్న విషయాలు బయటపడుతున్నాయి. ఇది కేవలం అక్కసుతో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు కాదు. ఎక్సైజ్ పోలీసులే స్వయానా కేసులు పెడుతున్నారు. ఇలా కల్తీ మద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగిపోతున్నదని, ప్రజారోగ్యం ఆందోళనలో పడిందని, కొందరు మరణించారని తాము సేకరించిన సమాచారంతో కొన్ని మీడియా సంస్థలు వార్తలు రాస్తే అందులో ఒక మీడియా సంస్థ సంపాదకుడిమీద, ఒకరిద్దరు విలేకరుల మీద ఆధారాలు చూపండని కేసులు పెడుతున్నారు.




# ఏది సనాతనం.. ఏది కాదు?

సనాతన ధర్మానికి అపచారం పేరుతో ఈ మధ్య దేశంలో అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై షూ విసిరిన ఘటన సంచలనం అయింది. అలాంటి ఘటన జరగడం ప్రపంచంలో ఇదే మొదటి సారికాదు. 2008 లో బాగ్దాద్ లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ డబ్ల్యు బుష్ పై ఇరాకీ జర్నలిస్ట్ షూ విసిరిన ఘటన పెను సంచలనమే అయింది. అయితే రెండు వేర్వేరు సందర్భాలు. ప్రజాస్వామ్యం పేరుతో వ్యూహాత్మక చమురు క్షేత్రాలపై పట్టుకోసం ప్రాచీన నాగరికత దేశాల దోపిడీపై జరిగిన నిరసన అది. శక్తివంతమైన పశ్చిమ దేశాలు ఇష్టారాజ్యంగా ప్రవర్తించాయి. ఇరాక్ పాలకులు ఒకప్పుడు వారి అనుయాయులు ప్రస్తుతం టెర్రరిజం స్పాన్సర్ గా ముద్రపడ్డారు. ఏమైనా షూ విసిరిన ఘటన రెండు సందర్భాల్లోనూ సంచలనమే. భారతదేశంలో అణగారిన వర్గాలు పేద దళితులు, ఆదివాసీలకు, ముఖ్యంగా మహిళలకు చాలాకాలం వారు హద్దు మీరకుండా చూపిన ఆయుధం షూ (చెప్పులు). దశాబ్దాలపాటు వారిని అవమానించినా, వేధించినా ఎవరికీ పట్టలేదు. %ూాశ్రీంశీ =ఝుం% – పాలమూరులో కోరలు చాస్తున్న గంజాయి %ూాఌజవతీఅంవఎవత్% ఆ ఘటనలు నమోదు కాలేదు. అది వారి ఖర్మ, దురదృష్టంగా వదిలేశారు. అధికార స్థానంలో ఉన్న వారిపై షూ విసిరితే దేశవ్యాప్తంగా గగ్గోలు చెలరేగింది. తాజా సందర్భంలో సనాతన ధర్మ రక్షణ కోసం అదీ దళితునిపై ఓ న్యాయవాది షూ విసరడం అన్నది అర్థం లేనిది. భారత దేశంలో చాలా గ్రామాలలో ఇప్పటికీ అగ్రకులాలకు చెందినవారు దళితులైన వంటవారు వండిన మధ్యాహ్న భోజనం ముట్టడం లేదు. దళితులకు మధ్యాహ్న భోజనం వంట పని అప్పగించినందుకు నిరసనలు జరిగిన సందర్భాలు ఎన్నో. ఏ మతం ఈ వైఖరిని ఖండించలేదు. అలాగే సమర్థించలేదు. ఇటీవలి కాలంలో సనాతన ధర్మం కొత్త యుద్ధ నినాదంగా మారింది. సంప్రదాయం పేరుతో మహిళలను జీన్స్ ధరించరాదని ఆంక్షలు పెడుతున్నారు. పితృస్వామ్య వ్యవస్థ తాబేదారులుగా మారినవారు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, తమ స్వేచ్ఛకు తామే అడ్డుపడుతున్నారు. సనాతన ధర్మ సంస్కృతి అనుసరిస్తున్నామని చెప్పుకుంటూ, జీన్స్ ధరించిన పురుషులే ఈ చర్యలకు దిగుతున్నారు. సనాతన ధర్మ పురుషులు జీన్స్ ధరించవచ్చని బోధించిందా.. మహిళలు జీన్స్ ధరిస్తే భయం ఎందుకు? స్వాతంత్ర్య పోరాటం జరిగిన రోజులలో బ్రిటీష్ పాలకులనుంచి స్వరాజ్యం కోసమే కాదు. కుల, మత, జాతి, వర్ణ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం సాగింది. సంకుచిత భావాలు సమసిపోయాయి. %ూాశ్రీంశీ =ఝుం% – రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల పెంపు ఇప్పుడు ఆ విశాల భావాలు, ఆశయాలు చెదరిపోయాయి. ప్రస్తుతం సామాజిక న్యాయం పేరుతో పోరాటం సాగుతున్నా గౌరవం, గుర్తింపు, రాజకీయపరమైన గుర్తింపు, హక్కుల కోసమే సాగుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది తన కులాన్ని గొప్పగా ప్రదర్శించుకోవడానికి తంటాలు పడుతున్నారు. వారి దృష్టిలో సామాజిక సమానత్వానికి విలువలేదు. వివక్ష చూపడం, ఆధిపత్యం తన హక్కుగా ప్రవర్తిస్తున్నారు. సామాజికంగా అణచివేతకు గురైనవారికి రాజ్యాంగాన్ని ఆశ్రయించడం తప్ప మరో గత్యంతరం లేకుండా పోయింది. దీంతో అగ్రకులాలు సనాతన ధర్మంపై దాడి జరుగుతోందని గగ్గోలు చేస్తున్నాయి. సనాతన ధర్మం అంటే ఏమిటి? వేదాలలో ధర్మపై ఖచ్చిత మైన, విస్తృతమైన నిర్వచనం ఏమీ లేదు. అయితే రుగ్వేదంలో (10/ 190/11) ధర్మంను సత్యంతో కూడినదిగా పేర్కొంది. బృహదారణ్యకోపనిషత్తు, ధర్మం అంటేనే సత్యం అని నిర్వచించింది. సత్యమే గొప్పది. సత్యం కన్నా మరేమీ లేదు. యోగ వాసిష్టం కూడా సత్యమే ధర్మంగా పేర్కొంటుంది. ధర్ అన్న వ్యుత్పత్తి నుంచి ధర్మ అన్న పదం పుట్టింది. ధర్ అంటే కలిగి ఉండునది, భరించునది, సత్య శోధకులు సత్యం అంటే ధర్మం కోసం చేసే కృషిగా పేర్కొన్నారు. అంటే ధర్మం ఎవరికీ వ్యతిరేకం కాదు. ధర్మం విషయంలో ఎవరూ గొప్పకాదు. %ూాశ్రీంశీ =ఝుం% – మందే ముందు.. అదే పసందు! %ూాఌజవతీఅంవఎవత్% అది అనుసరించే అందరూ గౌరవింపబడతారు. ధర్మానికి పునాది అహింస. అహింస ద్వారానే సత్యం మనుగడ సాగిస్తుంది. భిన్న పద్ధతులలో జనం వ్యవహరించేందుకు అహింస తగిన స్థైర్యాన్ని ఇస్తుంది. అయితే, తమ మతం లేదా వ్యవహారంపై ఎవరైతే అహంకారంతో వ్యవహరిస్తారో అక్కడ సత్యం తన గొప్పతనాన్ని కోల్పోతుంది. అందుకే అహింస ధర్మానికి పునాది అయింది. విష్ణు పురాణంలో (సంపుటి 1, అధ్యయనం 7)లో అహింసను సత్యంతో విడదీయరానిదిగా పేర్కొంది. అహింస అంటే హింసకు వ్యతిరేకమైనది. ఈ నేపథ్యంలో ధర్మం పేరుతో షూ విసరడం అహింసను కాలరాయడమే. మొత్తం వివాదానికి సనాతన ధర్మం కేంద్ర బిందువైంది. నిజానికి సనాతనం అంటే ఏమిటన్నదే ప్రశ్న? అథర్వణ వేదం (10/8,/201) చక్కటి నిర్వచనం ఇచ్చింది. సనాతనం అనేది శాశ్వతమైన, కాలాతీతమైన, ప్రారంభం కానీ, ముగింపు కానీ లేదని సూచిస్తుంది. పగలు, రాత్రి అనేది లేదనిగా, మార్పు లేనిదిగా పేర్కొంటుంది. అంటే సనాతనం సంప్రదాయాలకు అతీతమైనది. అంటే అది షూ విసరడానికి కానీ, జీన్స్ ధరించకుండా నిరోధించడానికి కానీ, అనుమతించదు. సనాతన అంటే ఉపనిషత్తులలో పేర్కొన్న నలుగురు సనత్ బంధువుల వంటిది. అహంకారానికి కానీ, అజ్ఞానానికి కానీ తావులేనిది. కాలానుగుణంగా పునర్నిర్వచించుకోగలిగినది. సనాతనం స్ఫూర్తిదాయకమైనది. శాస్త్రీయ విజ్ఞానం, సత్యాన్వేషణలో ఎదురయ్యే సవాళ్లను ప్రశ్నించేది. అలాంటి సనాతన ధర్మం పేరుతో షూ విసరడం దారుణాతి దారుణం.

# సంపాదకీయం

## రామో విగ్రహావాన్ ధర్మః

రామో విగ్రహావాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చందప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చందప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల



### సకల సందలకు నిలయం అయోధ్య

అయోధ్య : రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశు సంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల్లో ఏసీబీ దాడులు..

### అర్ధరాత్రి నుంచి కొనసాగుతున్న సోదాలు



హైదరాబాద్: రాష్ట్ర సరిహద్దుల్లోని రవాణా శాఖ చెక్‌పోస్టులపై ఏసీబీ ఏకకాలంలో దాడులు నిర్వహించింది. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని 6 చెక్‌పోస్టుల్లో అర్ధరాత్రి నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని క్రిష్ణా చెక్‌పోస్ట్, సంగారెడ్డి జిల్లా చిరాగ్‌పల్లి, కామారెడ్డి జిల్లాలోని సలాబత్‌పూర్, మద్నూర్ చెక్‌పోస్టులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట చెక్‌పోస్టు, కుమ్రం భీమ్ జిల్లాలోని వాంకిడి చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల్లో నగదును స్వాధీనం చేసుకున్నారు. వాహనాల నుంచి ప్రైవేట్ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ దాడులు చేసింది. ఇటీవల కాలంలో రవాణా శాఖ చెక్‌పోస్టులపై ఏకకాలంలో ఏసీబీ దాడులు నిర్వహించడం ఇది రెండోసారి.

## 25 గంటల్లో 15 వేలకుపైగా దోసెలు..

### చెఫ్ విష్ణు మనోహర్ సరికొత్త రికార్డు



నాగ్‌పూర్ కు చెందిన ప్రఖ్యాత చెఫ్ విష్ణు మనోహర్ (%ఎఅంష్త్రఅబ మీఖఅశీష్ఖుతీ%) సరికొత్త రికార్డు సృష్టించారు. మహారాష్ట్రలోని అమరావతిలో 25 గంటలపాటు దోసెలు వేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాలో స్థానం దక్కించుకున్నారు. పాత బైపాస్‌లో ఉన్న గున్వంత్ లాన్‌లో శనివారం ఉదయం 7 గంటల నుంచి దోసెలు వేయడం ప్రారంభించిన విష్ణు ఆదివారం ఉదయం 8 గంటల సమయం వరకు 15,773 దోసెలు వేశారు. దాంతో గత ఏడాది తాను నెలకొల్పిన రికార్డును ఆయనే బద్దలుకొట్టారు. ఈ కార్యక్రమాన్ని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా నిర్వాహకులు పర్యవేక్షించారు. కాగా ఇప్పటివరకు విష్ణు మనోహర్ ఈ విధంగా తన స్టయిల్లో వంటల్లో ప్రయోగాలు చేసి, 30 రికార్డులు నెలకొల్పారు. ప్రస్తుతం నెలకొల్పిన రికార్డుతో వాటి సంఖ్య 31కి పెరిగింది. గత ఏడాది నాగ్‌పూర్‌లో 24 గంటలపాటు దోసెలు వేసి రికార్డు సాధించానని.. ఇప్పుడు అమరావతిలో 25 గంటలపాటు దోసెలు వేశానని చెఫ్ విష్ణు మనోహర్ తెలిపారు. భవిష్యత్తులో పుణె, హైదరాబాద్, కాన్పూర్, శంభాజీ నగర్‌లలో ఒక్కో గంట పెంచుతూ దోసెలు వేసి రికార్డు సాధిస్తానని చెప్పారు.


## సకల ధర్మసారం రామాయణం

### వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం

అయోధ్య : రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్భైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషఉడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకో మంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం.

## తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి : శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.



ఆధ్యాత్మికం

నినాదం

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి :** నూతనంగా ఎన్నికైన రిక్రియేషన్ క్లబ్ పెద్దపల్లి కార్యవర్గ సభ్యులకు ఆదివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ఎన్ ఎస్ భవన్ పాత రామకృష్ణ టాకీస్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కొట్టే సదానందం, జనార్ధన్ రావు, కె. శెట్టి వేణు, కిషన్ రెడ్డి, మహేందర్, అక్కపాక తిరుపతి, ఎల్లంకి మారుతి, వీరేశ్వర రావు, లింగారావు, రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు వేముల రామ్మూర్తి, బాలకిషన్, జకోటియా మాతంగి శ్రీనివాస్, మడిపల్లి శంకర్, సామ్ రెడ్డి, ఎల్లంకి ప్రకాష్, నరేంద్ర చారి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు





**ధర్మపురి, అక్టోబర్ 19, :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ని ప్రముఖ ఆలయం అయిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో ఆదివారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి మొదటి రోజు సందర్భంగా ప్రధాన దేవాలయంలో గల అద్దాలమండపంలో శ్రీ అమ్మవారికి లక్ష్మి పూజ కార్యక్రమములు లక్ష్మీసూక్తంతో, పురుషసూక్తంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థానం ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## ధర్మపురి మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు

### - సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**ధర్మపురి, అక్టోబర్ 19, :** ధర్మపురి మండల ప్రజల దీర్ఘకాల స్వప్నం నెరవేరింది. ధర్మపురి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక నంది చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి ప్రజలకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన మాట నిలబెట్టుకుని ఈరోజు ఆ హామీని నెరవేర్చారని పేర్కొన్నారు. ఈ ప్రాంత యువతకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ కళాశాల మైలురాయిగా నిలుస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ధర్మపురి విద్యార్థులకు గొప్ప వరం లభించిందని వారు పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు అడ్లూరి అని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా నెరవేర్చుతూ ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తున్నారని వారు తెలిపారు. ఈ సంబరాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 1998-99 ఎస్ఎస్సి మిత్ర బృందం ఆత్మీయ సమ్మేళనం



**ధర్మపురి, అక్టోబర్ 19, :** ధర్మపురి పట్టణంలోని 1998-99 ఎస్ఎస్సి మిత్ర బృందం సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 98-99ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులందరూ పాల్గొని తమ బాల్యపు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే ఇప్పటికే పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన మిత్రబృందం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రబృందం అధ్యక్షుడిగా తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బుక శ్రీనివాస్, షబ్బీర్, ప్రధాన కార్యదర్శి సంగెం సురేష్, కోశాధికారి సాధు సంతోష్, సలహాదారులు గంగాధరి మహేష్, చల్ల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరి కిరణ్ కుమార్, గౌరవాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్, మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

# కారు చీకట్లో వెన్నెల నింపిన దీపావళి

◆ దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి భూలోకసంచారం ◆ ఆశ్వీయుజ మాసంలో వచ్చే పవిత్ర పండుగ దీపావళి



**రామగిరి, అక్టోబర్ 19):-** ఆశ్వీయుజ మాసంలో కారు చీకట్లలో వెలుగులు నింపే దీపావళి పర్వదినం ఎంతో పవిత్రమైన పండుగ. సోమవారం రోజున శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ధనలక్ష్మి పూజలు నిర్వహిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. దేవతల కోరిక మేరకు నరకాసురుని సంహరించిన రోజున దీపావళి పండుగ జరుపుకుంటారు. పూర్వం కృతయుగంలో ఒకనాడు బ్రహ్మదేవుడు వైకుంఠానికి వెళ్ళి శ్రీమహాలక్ష్మిని లోకశ్రేయస్సు కోసం ప్రార్థన చేయగా అమ్మ ప్రత్యక్షమై నేను లోక సంచారము చేయటానికి వెళ్తాను అని ఆశ్వయుజ మాసం అమావాస్య నాడు లోక సంచారమునకు వచ్చింది. అమ్మ ఏకకాలంలో లోకమంత నిండిపోయింది. ఏ ఇంటికి వెళ్ళినా స్నానం లేదు, శుచీ శుభ్రత లేదు. అలా వెళ్తున్న అమ్మకు కశ్యప ప్రజాపతి గోశాల బాగా నచ్చింది శుచీశుభ్రతతో కళకళలాడుతోంది. అమ్మ లోపలికి అడుగు పెడుతుండగా ఆవులు రావద్దు అన్నాయి. నేను లక్ష్మిని, నా రాకకోసం సమస్త జీవులు కోరుకుంటున్నారు అలాంటిది మీరు వద్దు అంటున్నారు, ఆవులు తిరస్కరించిన దేవతలను నేను ఆదరించను అని శ్రీ మహా విష్ణువు చెప్పారు అని ఆవులతో అన్నది. శ్రీరామచంద్రుడు రావణాసురుని సంహరించిన తర్వాత అయోధ్యకు చేరుకున్న రాముడు కూడా దీపావళి వేడుకల్లో మమేకమైనట్లు రామాయణంలో చెప్పబడింది. అమ్మా లక్ష్మీదేవి నీవు చెంచలవు మాకు వేటిమీద కూడా ఆశలేదు కావున అలా అన్నాము తల్లీ అని గోవులు అన్నాయి. రా అమ్మా ఇంట్లోకి అని ఆహ్వానించి గోవులు సేవించాయి. అమ్మ ఆశ్వయుజ మాసం అమావాస్య (దీపావళి) రోజున ఎవరు సూర్యోదయానికి ముందు ఆవు పేడతో కలిపి చల్లి, గోమూత్రం చల్లి ముగ్గులు వేస్తారో, గోక్షీరంతో పాయసం చేసి నివేదిస్తారో ఆ ఇంటిలో నేను కొలువై ఉంటాను అని అమ్మ వరం ఇచ్చింది. ఇవి చేయలేని వారు సూర్యోదయానికి ముందు గోమూత్రం చల్లి గొబ్బెమ్మలు పెట్టి గుమ్మడి పూలు వేసి గుమ్మం ముందు ఆవు నెయ్యి దీపారాధన చేసిన ఆ ఇంట కొలువై ఉంటాను అని అమ్మ వరం ఇచ్చింది. మీ సంప్రదాయములను స్థితిగతులను అనుసరించి వీలు అయినంత వరకు యథా శక్తిగా పూజించాలి.

# రాజకీయాలలో యాదవులు ఎదిగేలా చైతన్య పరుస్తాం

◆ యాదవులకు అత్యంత పవిత్రమైన రోజు ఆదివారం ◆ మద్యం మాంసానికి దూరంగా ఉండాలి

◆ ఈనెల 24వ తేదీన నిర్వహించే యాదవ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

◆ యాదవ సంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్







**పెద్దపల్లి ప్రతినిధి :** యాదవులను రాజకీయాలలో ఎదిగేలా చైతన్య పరుస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించు కుంటామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేషం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ముందుగా యాదవ కుల బాంధవులకు సేవ చేసే భాగ్యం కల్పిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ గా వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉమ్మడి జిల్లాలోని యాదవ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ధీమావ్యక్తం చేశారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని, కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడంలేదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో పోటీ పడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమెలా అనే విషయమై మోటివేటర్స్‌తో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 24న శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఖాదర్ గూడెం గ్రామ శివారు కరీంనగర్ - వరంగల్ హైవే పక్కన గల అరవింద ఫాంహౌజులో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణతరగతులు జరుగుతాయన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో ఔత్సాహికులు చాలా మెలుకువలు నేర్చుకోవచ్చని, ఎన్నికల్లో పోటీపడాలను కుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాదవులకు అత్యంత పవిత్రమైన రోజు ఆదివారము అని, ప్రతీ ఆదివారం యాదవులేవరు కూడా మద్యం, మాసం ముట్టవద్దని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, మేకల రాజేందర్ యాదవ్, అట్ల సాగర్ యాదవ్, రాజం మహంతక్రిష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల విషయములో బీజేపీ ద్వంద వైఖరి మానుకోవాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.ముత్యం రావు



**రామగిరి, అక్టోబర్ 19:-** సిపిఎం రామగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలుపడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.ముత్యం రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల విషయమై తీర్మానం ప్రవేశపెట్టగా అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించి 6నెలలు అయిపోగా ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపాలి కానీ ఇప్పటివరకు పంపడం లేదు. బీజేపీ ఇక్కడ మద్దతు ఇచ్చి కేంద్రం అక్కడ గవర్నర్ ద్వారా ఆపడం జరుగుతుంది. దీనిని బట్టి బీజేపీ బీసీ42 శాతం రిజర్వేషన్ల కు వ్యతిరేకమని స్పష్టంగా ఈ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా బీసీలు అర్థం చేసుకోవాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. సిపిఎం నాయకత్వం గవర్నర్ ను కలవడానికి పెర్మిషన్ అడిగిన ఇవ్వకపోగా అరెస్ట్ చేసినారు. బీజేపీ తెలంగాణ ఎంపీలు కేంద్ర మంత్రులు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇంప్లెన్స్ చేయాలి. లేనియెడల ప్రజల ఆగ్రానికి గురికావలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకుపోయి తమ నిజాయితీని తెలపాలి అని సీపీఎం డిమాండు చేస్తుంది అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డి.కొమురయ్య జిల్లాకమిటి సభ్యులు, నాయకులు ఈ. కుమార్, ఏమ్. వెంకటేశ్వర్లు, వి.విజయ కుమార్ రెడ్డి, ఎండీ. అహ్మద్ పాషా, కే. సత్తయ్య, ఏమ్.సదానందం, బీ.రాయమల్లు, ఎన్. రమణా రెడ్డి, సీహెచ్. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం అనేది గొప్ప సేవకు నిదర్శనం

◆ తుంగలా మహేష్ చూపు సజీవం ◆ తుంగలా మహేష్ కుటుంబం తీసుకున్న మానవీయ నిర్ణయానికి కృతజ్ఞతలు ◆ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్





**రామగిరి, అక్టోబర్ 19:-** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో తుంగలా మహేష్ మృతి చెందగా వారి కుటుంబ సబ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించగా అనంతరం వారి కుటుంబ సభ్యులు భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ సమ్మయ్య ,తమ్ముడు సుధాకర్ పుట్టెడు దుఃఖంలో కూడా గొప్ప నిర్ణయం తీసుకొని నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఇట్టి విషయాన్ని క్లబ్ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి గారి విషయం తెలుపగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, వాసు లను సంప్రదించి విషయం తెలిపిన వెంటనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ ప్రదీప్ ను పంపించి సురక్షితంగా నేత్రాలను సేకరించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి కోల్పోయినవారికి చూపు ఇవ్వగలిగే గొప్ప అవకాశం కలిగిందన్నారు. అనంతరం మాట్లాడుతూ నేత్రదానం అనేది ఒక అద్భుతమైన మానవతా సేవ. మనం ఈ జీవితం ముగిసిన తర్వాత కూడా, మన నేత్రాలను దానం చేయడం ద్వారా, చూపు కోల్పోయిన వారికి వెలుగునిస్తాం. ఇది ఒక వ్యక్తి జీవితంలో చెయ్యగలిగే అత్యంత పెద్ద త్యాగం. చాలా మంది నేత్రదానం గురించి తెలియకపోవడం లేదా భయపడటం వల్ల ఈ సేవ తగ్గిపోతోంది. కానీ, నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం, కొత్త ఆశను కల్పించవచ్చు కాబట్టి ప్రతి ఒక్కరూ తమ చిత్తశుద్ధితో ,మానవత్వంతో ఆలోచించి నేత్రదాతలుగా ముందుకు రావాలి. మనం ఇచ్చే ఈ చిన్న దానం ద్వారా ఎవరో ఒకరికి జీవితాంతం చూపు పొందుతారు. ఈ మానవీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, సదాశయ ఫౌండేషన్, మరియు తుంగలా మహేష్ కుటుంబ సభ్యులకు సదాశియ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ మరియు ప్రజలు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ కాటం సత్యం,ఆకుల నారాయణ, సంపత్ రెడ్డి, పట్టెం రాజమొగిలి, బంగారి భూమయ్య, బెల్లాల వంశీ, పరుశరాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సక్సెస్...పేషంట్ డెడ్

◆ బీసీలకు రాజ్యాధికారం, 42 శాతం రిజర్వేషన్ల కోసం జరిగిన రాష్ట్ర బంద్ పై సామాన్యుల మనోగతంతో కూడిన ప్రత్యేక కథనం అందరి కోసం....

- ◆ రాష్ట్రబంద్ పై భిన్నాభిప్రాయాలు
- ◆ శత్రువేలేని యుద్ధం
- ◆ ఎవరి మీద కోపం?
- ◆ బంద్ దేనికోసం చేసినట్టు?
- ◆ ఉద్యమ పయనం ఎటు?
- ◆ కాంగ్రెస్,బిజెపి పరస్పర విమర్శలు
- ◆ ఊపందుకున్న ఉద్యమం తిరిగి మొదటికి



ధర్నాలో ఒకచోట కనిపించిన అన్ని పార్టీల జెండాలు

**(హైదరాబాద్ ) బ్యూరో:** మహాభారతంలో శకుని పాత్రను నిన్నటి బందు సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడ్డది అంటున్నారు సామాన్య పల్లె జనాలు. అందులో శకుని కి కౌరవుల మీద విపరీతమైన కోపం. వాళ్లను సర్వనాశనం చేయడానికి పూనుకున్న శకుని ఎంచుకున్న మార్గం ఏందంటే.. కౌరవులకు శత్రువులైన పాండవుల పక్షాన చేరడం కన్నా కౌరవులతో స్నేహం చేస్తేనే అనుకున్న లక్ష్యం ఈజీగా నెరవేరు తుందనుకున్నాడు. ఇప్పటి మన భాషలో కోవర్ట్ రాజకీయం అన్నట్టు. ఆ విధంగా కౌరవుల పక్షాన చేరి దిక్కుమాలిన సలహాలు ఇస్తూ చివరికి అనుకున్నది సాధిస్తాడు.

ఇప్పుడు బీసీలు సాగిస్తున్న పోరాటంలోకి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, దేశంలో అధికారం లో ఉన్న బిజెపి పార్టీలు చేరడాన్ని మామూలు జనాలు కూడా శకుని రాజకీయాలతో పోలుస్తున్నారు.

బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు ఈ రెండు పార్టీలు సంఘీభావాన్ని ప్రకటించడం.. దేశంలోనే ఎన్నడూ లేని విధంగా అధికార పక్షాలు ధర్నాలు చేయడం పోటా పోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో అసలు సమస్య మరుగున పడిపోయినట్లు అయింది. 42 శాతం రిజర్వేషన్ను బీసీలకు ఇవ్వడాన్ని అడ్డుకుంటున్నది నువ్వంటే నువ్వంటూ ఒకరినొకరు తిట్టుకుంటూ బీసీలను బకరాలు చేసింద్రు అని అక్షరం ముక్క తెలియని నిరక్షరాస్యులు కూడా కుండ బద్దలు కొట్టినట్టు చెప్తున్నారు.

రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీల కోసం మేము చేయాల్సిందంతా చేసాము బిజెపినే కేంద్రంలో అడ్డుకుంటున్నది అంటూ విమర్శిస్తే... రిజర్వేషన్లను సాధించుకోవడానికి సరైన విధానాన్ని రాష్ట్ర సర్కారు పాటించలేదని.. హైకోర్టులో వ్యతిరేకంగా పిటిషన్లు వేయించింది కాంగ్రెస్ పార్టీ వాళ్లే అంటూ.. ఏమాత్రం అవగాహన లేకుండా హైకోర్టు సుప్రీంకోర్టు కు తిరగడమే కాకుండా కామారెడ్డి డిక్లరేషన్ ఎలా చేశారు? అంటూ ఎదురుదాడికి దిగింది బిజెపి. ఇలా ఆవులు ఆవులు కొట్లాడి దూడల కాళ్లు విరగగొట్టినట్టు చేశారంటూ మండిపడుతున్నారు బహుజనసామాన్యులు.

హక్కుల సాధన కోసం ఏ సంఘాలయినా సాధారణంగా ప్రతిపక్షాల మద్దతు కోరుతూ ఉంటాయి. అలా బీసీ సంఘాలు ప్రతిపక్ష బీఆర్ఎస్ ను మద్దతు కోరిన వెంటనే కాంగ్రెస్ బిజెపిలు పోటాపోటీగా సంఘీభావాన్ని ప్రకటించడంతో బీసీల ఉద్యమం కాస్త కాంగ్రెస్ బిజెపిల పోరాటంగా మారిపోయింది అనడంలో ఏమాత్రం సందేహం లేదంటున్నారు.

బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపిన ఈ రెండు పార్టీలు తలుచుకుంటే క్షణాల్లో బీసీల రిజర్వేషన్ అమలు కాదా? అనే ప్రశ్న ఇప్పుడు సామాన్యులు కూడా అడుగు తున్నారు. ఏది ఏమైనా రాష్ట్రవ్యాప్తంగా బంద్ సంపూర్ణంగా విజయవంతం అయినా కూడా బీసీల కోరిక మాత్రం ఎప్పుడు నెరవేరుతుందో తెలియక పోవడంతో ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్ అన్న మాదిరిగా ఉందంటున్నారు సామాన్య పల్లె జనాలు.

## సింగరేణి స్థలంలో అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని అధికారులు..

◆ సెంటనకాలనీలో షాపుల పైన ◆ సింగరేణి విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలి ◆ సింగరేణి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి ◆ బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్

**రామగిరి, అక్టోబర్ 19:-** సింగరేణి సంస్థలోని భూములు అన్యాక్రాంతం కాకుండా ఒకపక్క ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అనునిత్యం కృషి చేస్తూ, ఎప్పటికప్పుడు ఎస్టేట్ ఎస్ఎన్పీసీ అధికారులని, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ విలువైన భూములను కాపాడుతున్నారని మరోపక్క ఎస్టేట్, ఎస్ఎన్పీసీ సిబ్బంది నిర్లక్ష్యంతో సింగరేణి స్థలాల్లో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.రామగిరి మండలంలోని సెంటనర్ కాలనీలో షాపుల పైన సింగరేణి విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని కొందరు సింగరేణి అధికారులు షాప్ యజమానులు కలిసి ఇష్టారాజన్న వ్యవహరిస్తున్నారని దీంతో సింగరేణి స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేశారని సింగరేణి సిబ్బంది సహకారంతోటే అక్రమ నిర్మాణం చేపట్టినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, ఎవరికి ఫిర్యాదు చేసినా తమకి ఏమీ కాదని నిర్మాణాలను చేపడుతున్న వ్యక్తి అనడం వెనక రాజకీయ నాయకుల హస్తం ఉందని సమాచారం. ఈ అంశం పై సింగరేణి కార్పొరేట్ ఎస్టేట్ జీఎం, ఎస్టేట్, ఎస్ఎన్పీసీ సిబ్బంది అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతానికి చేరుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక పేదవాడు ఒక భూనిరసుడు ఒక సింగరేణి కార్మికుని కుమారునికి ఒక్క షాపు కూడా లేదని ఉన్న షాపులు ఒక్కొక్కరికి రెండు మూడు షాపులు తీసుకొని పదివేల నుంచి 20వేల రూపాయలకు కిరాయిలకు ఇచ్చుకుంటున్నారని దీనిపైన సింగరేణి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని కార్మిక కుటుంబాల దగ్గర కూడా ఇష్టారాజంగా ధరలు అమ్ముతున్నారని జిఎస్టి తక్కువైనా కూడా ధరలు తక్కువ చేయడం లేదు ఒక్క యజమాని రెండు మూడు షాపులు కలిగి ఉండడం ఇది ఎక్కడి న్యాయం ఇది ఎక్కడ విడ్డూరం సింగరేణి కంపెనీని దోచుకుంటున్న షాపు యజమానుల పైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి పార్టీ తరఫున పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగరేణి కంపెనీ 8వ కాలనీ మాదిరిగా ఒక 100 షాపులను సింగరేణి కంపెనీ నిర్మాణం చేసి భూ నిర్వాసితులకు మాజీ కార్మికులకు కార్మికుల పిల్లలకు ఉపాధికి కల్పించాలని, సింగరేణి కూడా లాభం వస్తదని తక్కువ రేటుతో కిరాయిలకు ఇవ్వాలని 100 షటార్లు నిర్మించాలని అలాగే కొలతల ప్రకారం పీనల్ రెంటు కూడా వసూలు చేయక పది సంవత్సరాలు అవుతుందని కమర్షియల్ షట్టర్లకు కూడా తక్కువ పీనల్ రెంటు సింగరేణి అధికారులు చేస్తున్నారు. ఈ సమస్య పైన కేంద్రమంత్రి బొగ్గు గనుల శాఖ మాత్యులు జి.కిషన్ రెడ్డి దృష్టికి సింగరేణి సిఎన్ఎండి అండ్ డైరెక్టర్ (పా)కు ఫిర్యాదు చేస్తామని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



యాదగిరి సత్తయ్య దృష్టికి తీసుకువెళ్తా ఒక ప్రకటన బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణం పై విచారణ చేపట్టి సింగరేణి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ కోరుతున్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారించే అద్భుత పండు ఇది.. మహిళలు తప్పక తినాల్సిందే



మహిళల్లో అధికంగా వచ్చే అనారోగ్య సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ముఖ్యమైనది. అయితే బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు తీసుకునే అనేకానేక చర్యల్లో ఆహారం ఒకటి. సరైన ఆహారం తింటే శరీరంలో క్యాన్సర్ కారకాలు ఉత్పత్తి కాకుండా నివారించవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారించే ఆహారాల్లో పుచ్చకాయ ముఖ్యమైనది. ఇది రుచికి ఎంత కమ్మగా ఉంటుందో, దాని వల్ల చాలా ప్రయోజనాలు కూడా అంతే అధికంగా ఉన్నాయి. పుచ్చకాయలో 90 శాతం నీరు ఉంటుంది. కాబట్టి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ఈ పండు ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వివిధ వ్యాధులను దూరం చేస్తాయి పుచ్చకాయ క్యాన్సర్ను నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ (కణాలను నాశనం చేసే క్రియాశీల అణువులు) తొలగించడంలో సహాయపడతాయి. అందుకే పుచ్చకాయ వివిధ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది ఫ్రీ రాడికల్స్ను తొలగించడం ద్వారా క్యాన్సర్ నివారించడంలో సహాయపడుతుంది. ప్రత్యేకంగా ఇది రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుచ్చకాయలో ఉండే లైసోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ సూర్యుని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఫలితంగా పుచ్చకాయ సన్ టాన్ తొలగించడమే కాకుండా, చర్మ క్యాన్సర్ను కూడా నివారిస్తుంది. పుచ్చకాయలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ పుచ్చకాయ తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. అంతేకాకుండా ఈ సీజనల్ వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కళ్లను రక్షిస్తుంది. నీటి కంటెంట్తో పాటు, పుచ్చకాయలో తగినంత మొత్తంలో విటమిన్-బి6 ఉంటుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజూ పుచ్చకాయ తినడం వల్ల వేసవితాపం నుంచి కాపుడుకోవచ్చు. పుచ్చకాయలో ఎక్కువగా నీరు ఉంటుంది. కేలరీల కంటెంట్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి శరీర బరువును తగ్గించుకోవాలనుకుంటే, ప్రతిరోజూ మీ ఆహారంలో ఈ పండును తీసుకోవచ్చు.

## ఆలివ్ ఆయిల్తో అద్భుతాలు..! ఇలా వాడితే మధుమేహం పరార్..



మధుమేహం అనేది ఒక దీర్ఘకాలిక అనారోగ్య సమస్య. ఈ వ్యాధి ఒకసారి వస్తే ఎప్పటికీ నయం కాదు. ఎందుకంటే దీనిని పూర్తిగా నయం చేసే చికిత్స ఇంతవరకు అందుబాటులోకి రాలేదు. చాపకింద నీరులా సోకే మధుమేహం రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. రక్తంలో గ్లూకోజ్ పెరిగినప్పుడు మనిషికి మధుమేహం వస్తుంది. గ్లూకోజ్ మన శరీరానికి శక్తి ప్రధాన వనరుగా పరిగణించబడుతుంది. శరీరం గ్లూకోజ్ని తయారు చేయగలదు. ఇన్సులిన్ అనేది ప్యాంక్రియాస్ ఉత్పత్తి చేసే హార్మోన్. ఇది గ్లూకోజ్ కణాలలోకి ప్రవేశించడానికి సహాయపడుతుంది. మధుమేహం బాధితుల్లో శరీరం తగినంత ఇన్సులిన్ను ఉత్పత్తి చేయదు..లేదంటే ఇన్సులిన్ను సరిగ్గా ఉపయోగించదు. అటువంటి పరిస్థితిలో గ్లూకోజ్ రక్తంలో పేరుకుపోతుంది. కణాలకు చేరుకోలేకపోతుంది. మధుమేహం మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది మూత్రపిండాలు, నాడీ వ్యవస్థ, గుండె ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి, నిపుణులు ఆరోగ్యకరమైన జీవనశైలిని, మంచి ఆహారాన్ని సిఫార్సు చేస్తారు. మధుమేహాన్ని నియంత్రించడంలో ఆలివ్ ఆయిల్ ఎంత ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం మధుమేహాన్ని నియంత్రించడానికి ఆలివ్ ఆయిల్ ప్రయోజనాలు: ఆలివ్ ఆయిల్ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2డయాబెటిస్ రోగులకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది. ఆలివ్ నూనెలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. ఆలివ్ ఆయిల్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. అధిక చక్కెర కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో, యాంటీఆక్సిడెంట్లు దాని స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.ఇదిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు మధుమేహం వల్ల శరీరంలో చాలా సార్లు వాపు వస్తుంది. ఆలివ్ ఆయిల్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, సెల్ డ్యామేజ్ను నివారిస్తాయి. 1టేబుల్ స్పూన్ ఆలివ్ నూనెలో 14 గ్రాముల మొత్తం కొవ్వు ఉంటుంది. కానీ ఫైబర్, చక్కెర ఉండదు. ఇది విటమిన్లు మంచి మూలం. ఆలివ్ నూనెలో ఫైటోస్టెరాల్స్ ఉంటాయి.ఇదిగుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇదిమన ఆహారం నుండి కొలెస్ట్రాల్ శోషణను నిరోధిస్తుంది. గుండె జబ్బులతో సంబంధం ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. మీరు ఒక రోజులో ఎంత తింటారు అనేది ముఖ్యం. మీరు రోజుకు 3 నుండి 4 టీస్పూన్ల ఆలివ్ నూనెను మాత్రమే తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్ ఇతర ప్రయోజనాలు..ఆలివ్ ఆయిల్ మంటను తగ్గిస్తుంది. ఆలివ్ నూనె ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆలివ్ ఆయిల్ చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ను పెంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆలివ్ నూనె రక్తపోటును తగ్గిస్తుంది.

## దుబ్బ తండా వద్ద నిరుపయోగంగా వైకుంఠధామం








**తొర్రూరు, :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండ ప్రాంతంలో లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామం పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో దర్శనమిస్తుంది. అంతేకాకుండా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థలం లేని నిరుపేదలు ఎవరైనా చనిపోతే వైకుంఠ ధామం ఉపయోగించు కోవాలన్నా సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వైకుంఠధామంలో చెత్త చెదారం తొలగించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, అక్టోబర్ 19, :** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణంలో ప్రముఖ ఆలయం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం పురుష సూక్తంతో మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు స్థంభంకాడి గణేష్, దేవస్థానం వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు మదు శంకర్ శర్మ, మదు రామశర్మ, కొరిడె శంకర్ శర్మ, తాడూరి బలరాం శర్మ, పెండ్యాల బాలకృష్ణ శర్మ, పెండ్యాల మహేందర్ శర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, కాసర్ల వెంకటరమణ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు ద్యావళ్ల సాయి శర్మ, విశ్వనాథ శర్మ, బొజ్జ రాజగోపాల్ శర్మ, సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## నేలపై పడుకుంటే ఇన్ని లాభాలా..? తెలిస్తే బెడ్కు గుడ్ బై చెప్పేస్తారు..!



కాలం మారింది.. దాంతో పాటుగానే ప్రజల జీవన విధానాలు మారిపోతున్నాయి. సౌకర్యాల విషయానికి వస్తే చాలా మంది ప్రజలు లగ్జరీ లైఫ్ కోసం పరుగులు పెడుతున్నారు.కానీ నేటికీ నేలపై పడుకునే పాత సంప్రదాయం ఇప్పటికీ సరైనదని మరోసారి నిరూపించబడింది ఈ ఆధునిక యుగంలో అందరూ మంచాలు, సుతిమెత్తటి బెడ్లను వాడుతున్నారు. కానీ, అలాంటి మంచాన్ని వదిలి నేలపై పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా..? ఆ లాభాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నేలపై పడుకోవడం వల్ల కలిగే అసంఖ్యాక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేల మీద పడుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం: మనస్తత్వవేత్తలు నేలపై పడుకోవడం వల్ల శరీరం రిలాక్సేషన్, నేలతో అనుబంధం ఏర్పడుతుందని అంటున్నారు. నేలపై పడుకోవడం వల్ల శరీర భంగిమ సరైన రీతిలో ఉంటుంది. అదే బెడ్పై పడుకున్నప్పుడు మనం నిద్రించే సమయంలో కుంగి ఉంటాయి. ఇది అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక నిటారుగా ఉంటుంది. మనం నేలపై పడుకున్నప్పుడు మన శరీరం పూర్తిగా రిలాక్స్ అవుతుంది. మనం పూర్తి విశ్రాంతి తీసుకుంటాము. ఇది వెన్నునొప్పిని తగ్గిస్తుంది. వెన్నెముకపై ఒత్తిడి తగ్గించుకునేందుకు పిల్లోను వాడుకోవచ్చు. నడుము భాగంలో పలుచని పిల్లోను పెట్టుకుని నిద్రించాలన్నది వైద్యుల సూచన. నేలపై పడుకోవడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలు: నేలపై పడుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన సహజమైన విశ్రాంతి లభిస్తుంది. ఇది మన వీపును నిటారుగా ఉంచుతుంది. కండరాలను రిలాక్స్ చేస్తుంది. మీరు ఫ్లాట్ ఫ్లోర్లో పడుకున్నప్పుడు, మీ మనస్సులోని ఆందోళనలు కూడా తగ్గుతాయి. నేటి బీజీ లైఫ్ అత్యధిక ఒత్తిడితో కూడిన యుగంలో నేలపై నిద్రపోవడం మనల్ని ప్రకృతికి దగ్గర చేస్తుంది. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మనం మరింత సమతుల్యత, ప్రశాంతతను పొందవచ్చు. నేలపై పడుకోవడం వల్ల మంచి నిద్రపడుతుంది. అదే విధంగా నిద్రలో సహజ శరీర కదలిక ఉంటుంది. పరుపులు, దిండ్ల ఒత్తిడి ఉండదు. మంచి రక్త ప్రసరణ ఉంటుంది. వేసవిలో నేలపై పడుకోవడం వల్ల శరీరానికి కాస్త చల్లగా అనిపిస్తుంది. నేల చల్లదనానికి, శరీర ఉష్ణోగ్రత నెమ్మదిగా తగ్గిపోతుంది. దీనివల్ల మరింత గాఢంగా నిద్ర పోవచ్చు. అంతేకాదు, చాలా మంది ఆఫీసు, ఇంటి పనితో అలసిపోతుంటారు. బాడీ పెయిన్స్ తో బాధ పడుతుంటారు. ఆ పెయిన్స్ ఉన్న వారు బెడ్ కి గుడ్ బై చెప్పి నేల మీద పడుకోవడం అలవాటు చేసుకోండి. ఆ హాయిని మీరు ఆస్వాదిస్తారు.

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట..
## ధీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ

ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

# ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ధకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందు కోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. ఫండ్ కేటాయింపులు.. ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా ధీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను



విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

## ఎరుపు రంగు కారు నంబర్ ప్లేట్ ఎవరు వినియోగిస్తారో తెలుసా? మీకు తెలియని ఎన్నో ఆసక్తికర విషయాలు




కారు ఉంటే దానికి నంబర్ ప్లేట్ తప్పక ఉంటుంది. 'మోటార్ వెహికల్ యాక్ట్ 1988' ప్రకారం ప్రతి వాహనం నంబర్ ప్లేట్‌పై స్థానిక కార్యాలయం జారీ చేసిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటుంది. కానీ ఈ నంబర్ ప్లేట్లన్నీ ఒకే రంగులో కాకుండా విభిన్న రంగులతో ఉంటాయి. ఒకటి నలుపు, మరొకటి పసుపు. అధికంగా కారులకు తెలుపు లేదా పసుపు రంగు ప్లేట్లు వాడతారని చాలా మందికి తెలుసు. అయితే మిగిలిన రంగుల అర్థం ఏమిటో తెలుసా? బ్లాక్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ రకమైన బ్లాక్ కలర్ బోర్డ్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ పసుపు రంగులో ఉంటుంది. నలుపురంగు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను వ్యాపారం కోసం ఉపయోగిస్తారు. వీరు అద్దె కారును కొనుగోలు చేస్తే, అది నల్ల నంబర్ ప్లేట్‌తో వస్తుంది. ఈ ప్లేట్ సాధారణంగా లగ్జరీ హోటళ్లలో ఉపయోగిస్తుంటారు. అయితే బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాన్ని నడపడానికి డ్రైవర్ కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం లేదు. బ్లూ నంబర్ ప్లేట్లు.. విదేశీ దౌత్యవేత్తలను రవాణా చేయడానికి నీలం నంబర్ ప్లేట్‌లతో కూడిన వాహనాలు ఉపయోగిస్తారు. వాటిపై వివిధ రకాల కోడ్‌లు ఉంటాయి. ఈ కోడ్‌లు.. ఐక్యరాజ్యసమితి కోసం కాన్సులర్ కార్ప్స్ కోసం డిప్లొమాటిక్ కార్ప్స్ కోసం అని ఉంటాయి.రెడ్ నంబర్ ప్లేట్.. కార్యాలయం నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చేంత వరకు మన దేశంలో జారీ చేసే తాత్కాలిక నంబర్ ప్లేటు ఇది. ఆ సంఖ్య సాధారణంగా రెడ్ కలర్ నంబర్ ప్లేట్ బోర్డుపై ఇస్తారు. కానీ ఇలాంటి తాత్కాలిక నంబర్లకు ఒక నెల మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. అయితే ప్రతి రాష్ట్రానికి తాత్కాలిక నమోదుకు సంబంధించి దాని స్వంత నియమాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఎరుపు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను రోడ్డుపైకి అనుమతించరు. గ్రీన్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగిస్తారు. ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, ఈ-రిక్షాలు, బస్సులకు ఈ రంగు నంబర్ ప్లేట్‌లతో ఉంటాయి. దానిపై తెల్ల అక్షరాలతో కారు నంబర్ రాసి ఉంటుంది. పసుపు నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ అందరికీ సుపరిచితమే. ఈ రంగు నంబర్ ప్లేట్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే వాహనాలపై ఉంటాయి. టాక్సీలు, ప్రైవేట్ క్యాబ్‌లు, ట్రక్కులు, బస్సులలో పసుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. కమర్షియల్ పర్మిట్ కలిగిన వాహనాలకు పసుపు రంగులో నంబర్ ప్లేట్ ఉంటుంది. వైట్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ మనదేశంలో సర్వసాధారణం. వీటిపై నల్ల అక్షరాలతో వాహనం నంబర్ రాసి ఉంది. ఇటువంటి వాహనాలను వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. సాధారణంగా కారు కొనుగోలు చేసిన వారందరికీ ఈ బోర్డు వస్తుంది. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు.. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు రక్షణ సిబ్బంది, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందినవి. వీటితో సంబంధం ఉన్న వ్యక్తులు మాత్రమే ఈ ప్రత్యేక నంబర్ ప్లేట్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తారు. అశోక స్థంభం ఉన్న రెడ్ నంబర్ ప్లేట్లు.. ఈ రకమైన నంబర్ ప్లేట్‌లను సామాన్య ప్రజలు, మంత్రులు, అధికారులు ఉపయోగించడానికి వీలులేదు. భారత రాష్ట్రపతి,ప్రతి రాష్ట్ర గవర్నర్ కార్లకు మాత్రమే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. తమ వాహనాలపై భారతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రదర్శించడం దీని ప్రత్యేకత.

## బైక్ ధరతో కారు కొనేయొచ్చు.. అది కూడా ఎలక్ట్రిక్, ఎంతంటే



కారు కొనుక్కోవాలని ప్రతీ ఒక్కరి కోరిక. మధ్య తరగతి ప్రజలు కూడా ఇటీవల కార్లను వినియోగిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తుండడం, సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ కూడా పెరగడంతో చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పటికీ చాలా మంది ధర, మెయింటెనెన్స్‌కు భయపడి కారు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు. అయితే ఒక హై ఎండ్ బైక్ ధరలో కారు వస్తే ఎలా ఉంటుంది. అది కూడా ఒక ఎలక్ట్రిక్. దీనిని నిజం చూసి చూపించింది ఇండోర్ రాష్ట్రానికి చెందిన వింగ్స్ ఈవీ అనే భారీ ఆటోమొబైల్ కంపెనీ. కేవలం రూ. 2 లక్షలకే ఒక బుల్లి ఎలక్ట్రిక్ కారును పరిచయం చేసింది. రాబిన్ ఈవీ పేరుతో తీసుకొస్తున్న ఈ కారును జీరో పొల్యూషన్‌తో పాటు తక్కువ ధరలో తీసుకురావడం విశేషం. ఒక పెద్ద సైజ్ బైక్‌ను పోలి ఉన్న ఈ కారు ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి. రూ. 5 వేలు ముందస్తుగా చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. తొలి ఏడాదిలో 3 వేల యూనిట్స్ ని విక్రయించాలన్న లక్ష్యంతో కంపెనీ ఉంది. బెంగళూరులో ఇప్పటికే 300కిపైగా టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహించారు. తొలికారును 2025లో లాంచ్ చేయనున్నారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తొలుత వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ధర తక్కువ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన పనిలేదు. ఈ కారు బేస్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 65 కి.మీ రేంజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ విషయానికొస్తే సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 90 కి.మీలు దూసుకెళ్లొచ్చు. రోజూ ఆఫీసుతో పాటు ఇతర పనులకు వెళ్లే వారికి ఈ కార్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పార్కింగ్ విషయంలో కూడా టెన్షన్ ఉండదు. ఈ కారు పొడవు.. ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంత ఉంటుంది. కారు ఇద్దరూ కంఫర్ట్‌గా కూర్చోవచ్చు. వెనకాల అయితే మరో చిన్న పిల్లాడు కూర్చునే అవకాశం ఉంటుంది. ఈ కారు ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది ఎలాంటి గేర్లు ఉండవు. భద్రత విషయంలో కూడా ఈ కారు ప్రాధాన్యత ఇచ్చింది. సీట్ బెల్ట్, ఆడియో అలర్ట్స్, సేఫ్టీ వాయిలేషన్ అలర్ట్ వంటి అధునాతన ఫీచర్లను అందించారు. ఇక ఈ కారును మొత్తం మూడు వేరియంట్స్‌లో తీసుకొస్తున్నారు. ఈ కారు బేస్ వేరియంట్ రాబిన్ ఈవీ 'ఈ' వేరియంట్ ధర రూ. 1,99,000గా ఉండనుంది. ఇందులో ఏసీ ఉండదు. ఇక మరో వేరియంట్ 'ఎస్' ధర రూ. 2,49,000గా ఉండనుంది. ఇందులో కేవలం బ్లోయర్ మాత్రమే ఉంటుంది. ఇక టాప్ వేరియంట్ 'ఎక్స్' ధరను రూ. 2,99,000గా నిర్ణయించారు. ఇందులో ఏసీతో పాటు మరికొన్ని ఫీచర్స్ అందించనున్నారు.

# వ్యాపారం




## వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

## ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

# ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిళ్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

# రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



# రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

## క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిఠారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.


# డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

# పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# భారత స్టార్ల ఫ్లాప్ షో..
# తొలి వన్డేలో ఆస్ట్రేలియా అలవోక విజయం..!

వర్షం అంతరాయం నడుమ సాగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా అలవోక విజయం సాధించింది. స్వదేశంలో బౌలర్లు రెచ్చిపోవడంతో.. టీమిండియాకు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసిన ఆసీస్.. వికెట్ల తేడాతో గెలుపొందింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం నిర్దేశించిన 131 పరుగుల ఛేదనలో కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్).. వికెట్ కీపర్ జోష్ ఫిలిప్పే(37)లు రాణించారు. ఫిలిప్పే ఔటైనా మ్యాట్ రెన్‌షా(21 నాటౌట్) దూకుడుగా ఆడడంతో.. 21.1 ఓవర్లోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఈ విజయంతో మూడువన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది కంగారూ టీమ్. భారీ అంచనాలతో అస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టుకు షాక్. తొలి వన్డేలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ భారీ విజయం సాధించింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 26 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో టీమిండియాను కట్టడి చేసిన కంగారూ జట్టు.. అనంతరం లక్ష్యాన్ని అలవోకగా ఊదిపడేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్).. వికెట్ కీపర్ జోష్ ఫిలిప్పే(37)లు ధనాధన్ ఆడగా.. కుర్రాడు మ్యాట్ రెన్‌షా( 21 నాటౌట్) దంచేయగా 7 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. పెర్త్‌లోని ఆప్టస్ మైదానంలో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ 136 రన్స్ చేయగా.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 26 ఓవర్లలో 131గా నిర్ణించారు. స్వల్ప ఛేదనలో బరిలోకి దిగిన ఆతిథ్య జట్టుకు ఆదిలోనే షాకిచ్చాడు అర్ష్‌దీప్ సింగ్. రెండో ఓవర్లోనే డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను (8) ఔట్ చేశాడు.

ఆఫ్‌సైడ్‌లో బౌండరీకి యత్నించిన హెడ్ బౌండరీ వద్ద హర్షిత్ రానా చేతికి చిక్కాడు. దాంతో. 10 పరుగులకే ఆసీస్ తొలి వికెట్ పడింది. అనంతరం కెప్టెన్ మిచెల్ మార్ష్(46 నాటౌట్), మాథ్యూ షార్ట్(8) ఇన్నింగ్స్ నిర్మించి జట్టు స్కోర్ 40 దాటించారు. అయితే.. స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన శుభ్‌మన్ గిల్ వ్యూహం ఫలించింది. కట్ షాట్ ఆడిన షార్ట్.. థర్డ్ మ్యాన్‌లో రోహిత్ చేతికి సులువైన క్యాచ్ ఇచ్చాడు. దాంతో.. 44 వద్ద కంగారూ టీమ్ రెండో వికెట్ కోల్పోయింది. వెంటనే మరో వికెట్ తీసి కంగారూలను ఒత్తిడిలో పడేయాలనుకున్న భారత కెప్టెన్ వ్యూహం పారలేదు. మార్ష్ జతగా.. ఫిలిప్పే బౌండరీలతో చెలరేగాడు. దాంతో.. ఆసీస్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని సుందర్ విడదీశాడు. అప్పటికీ ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలోనే ఉంది. ఆ తర్వాత వచ్చిన మ్యాట్ రెన్‌షా (0) సైతం దంచేయగా.. 21.1 ఓవర్లోనే ఆసీస్ విజయం సాధించింది. రాహుల్, అక్షర్ ఆదుకోగా.. వర్షం అంతరాయాల నడుమ జరుగుతున్న తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆరంభంలోనే రోహిత్ శర్మ(8)ను ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేకిచ్చాడు హేజిల్‌వుడ్. క్రీజులో కుదురుకునేలా కనిపించిన విరాట్ కోహ్లీ(0)ని



మిచెల్ స్టార్క్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10) శ్రేయాస్ అయ్యార్(11)లు సైతం ఎక్కువ సేపు నిలవలేదు. 45కే నాలుగు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(38), అక్షర్ పటేల్(31) ఆపద్బాదంవుల పాత్ర పోషించారు. కంగారూ పేస్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్న అక్షర్‌ను కుహ్నేమాన్ ఔట్ చేయగా.. మరింత కష్టాల్లో పడింది టీమిండియా. అయితే.. వాషింగ్టన్ సుందర్(10), నితిశ్ కుమార్ (19 నాటౌట్)ల జతగా జట్టు స్కోర్ 120 దాటించాడు రాహుల్. టెయిలెండర్లు విఫలమవ్వడంతో 26 ఓవర్లలో భారత్ 9 వికెట్లు కోల్పోయి 131 రన్స్ కొట్టింది.

## కేఎల్ రాహుల్‌పై అంబటి రాయుడు ప్రశంసల జల్లు

### అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని ప్రశంసా

టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని కొనియాడాడు. ఒత్తిడిని అధిగమిస్తూ అతను ఆడిన తీరు అమోఘమని రాయుడు ప్రశంసించాడు. ఆస్ట్రేలియాతోనే జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్ పరిహారమని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన సెమీఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్(34 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీతో కలిసి తీవ్ర ఒత్తిడిలో రాహుల్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆఖరి వరకు క్రీజులో నిల్చొని భారీ సిక్సర్‌తో భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. అయితే ఇదే ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో కేఎల్ రాహుల్(107 బంతుల్లో 66) జిడ్డు బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమయ్యాడు. దాంతో అప్పట్లో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పటికీ కేఎల్ రాహుల్ క్రీజులో ఉంటే అభిమానులు భయపడుతారు. అంతలా ఈ ఇన్నింగ్స్ అతని బ్యాటింగ్‌పై ప్రభావం చూపింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాయుడు.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కేఎల్ రాహుల్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు. ఎందుకంటే నెంబర్ 6లో ఆడటం అతనికి అలవాటు కాదు. కానీ అపారమైన పరిణితి కనబరుస్తూ ఒత్తిడిని అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. అతను తీసుకున్న రిస్క్.. ఆడిన షాట్స్ అమోఘం. ఒత్తిడి మొత్తాన్ని అతనే భరిస్తూ.. విరాట్ కోహ్లీకి స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్‌తో విముక్తి లభించిందనుకుంటున్నా. ఆ తప్పిదాన్ని అతను మనసులోనే ఉంచుకొని.. చక్కగా సరిదిద్దుకున్నాడు. ఫైనల్లోనూ అతను ఇదే తరహా ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నా.జట్టులోని ప్రతీ ఒక్కరికి ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించే సామర్థ్యం ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం. అందరూ తీవ్ర ఒత్తిడిలో అద్భుతంగా రాణిస్తూ టీమిండియాకు విజయాలు అందిస్తున్నారు. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీతో కలిసి ఈ రోజు బాధ్యత తీసుకున్నారు. ప్రతీ ప్లేయర్ తాము ఓ మ్యాచ్ విన్నర్ అనే విషయాన్ని రుజువు చేసుకున్నారు. ఇలాంటి ఆటగాళ్లు జట్టులో ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు.

## ఇండియన్ టాప్ కెప్టెన్‌గా రోహిత్ రికార్డు..

### చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరికతో అరుదైన ఘనత



భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డులకెక్కాడు. టీమిండియాను నాలుగు రకాల ఐసీసీ టోర్నీ ఫైనల్ కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా ఘనత వహించాడు. 2022 ఫిబ్రవరిలో సారథిగా పగ్గాలు చేపట్టిన రోహిత్.. ఈ మూడేళ్లలో అనితర సాధ్యమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ కు భారత్ ను చేర్చి, తొలి ఐసీసీ టోర్నీ ఫైనల్ ఘనతను సాధించాడు. అదే ఏడాది సొంతగడ్డపై జరిగిన 2023 వన్డే ప్రపంచకప్ లో అజేయంగా నిలిపి, ఫైనల్ కు చేర్చాడు. ఇక తర్వాత ఏడాది వెస్టిండీస్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లోనూ ఫైనల్లో స్థానం సంపాదించేలా పావులు కదిపాడు. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్లతో ఓడించి, తన కెప్టెన్సీలో నాలుగో ఐసీసీ టైటిల్ పోరుకు భారత్ అర్హత సాధించేలా చేశాడు. అయితే ఇందులో టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో 209 పరుగులతో, వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆరు వికెట్లతో ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. అయితే టీ20 ప్రపంచప్ ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి 2007 తర్వాత టీమిండియా రెండోసారి టైటిల్ లిఫ్ట్ చేసేలా తన నాయకత్వ ప్రతిభ చాటాడు. గతంలో మూడు ఐసీసీ టోర్నీ ఫైనల్స్ కు చేర్చిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లలో భారత్ ను ఫైనల్ కు చేర్చాడు. అయితే అన్ని టోర్నీలలో భారత్ విజేతగా నిలిచింది. గతేడాదే ఈ ఫైనల్ చేరిక ఘనతను రోహిత్ సమం చేయగా, తాజాగా ఆ రికార్డును బద్దలు కొట్టి టీమిండియా తరపున మేటీ కెప్టెన్ గా ఎదిగాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను దుబాయ్ వేదికగా భారత్ ఆడుతుంది. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీస్ లాహోర్ లో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో టీమిండియాతో తలపడుతుంది. మంగళవారం జరిగిన సెమీస్ మ్యాచ్ లో భారత్ కొన్ని ఘనతలు సాధించింది. తనకు కొరకరాని కొయ్యలా మారిన ఆసీస్ ను దాదాపు 14 ఏళ్ల తర్వాత నాకౌట్ లో మట్టి కరిపించింది. సొంతగడ్డపై 2011లో జరిగిన వన్డే ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆసీస్ ను ఓడించింది. అప్పుడు 261 పరుగుల టార్గెట్ ను ఛేదించి, కంగారూలను ఇంటిముఖం పట్టించింది. ఆ మ్యాచ్ లో పూర్తి చేసిన 261 పరుగుల టార్గెటే ఆసీస్ పై భారత్ కు అత్యధిక ఛేదన కావడం విశేషం. తాజాగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో 265 పరగుల టార్గెట్ ను ఛేదించి, నాకౌట్ లో ఆసీస్ పై తన రికార్డును మెరుగు పర్చుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరగులకు ఆలౌటవగా.. మరో 11 బంతులు మిగిలి ఉండగానే 267-6 తో భారత్ విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (84) కీలక ఇన్నింగ్స్ తో ఛేజింగ్ లో తన ప్రతిభను మరోసారి చాటాడు.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ టాప్ 5లోకి విరాట్

### నాలుగో ర్యాంక్‌కు చేరుకున్న కోహ్లీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సత్తా చాటాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్న విరాట్ ఒక స్థానం మెరుగుపర్చుకొని, నాలుగో ర్యాంక్?కు చేరుకున్నాడు. విరాట్ ప్రస్తుతం 747 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో ఉండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ప్లేస్?లు పడిపోయి ఐదో ర్యాంక్?లో కొనసాగుతున్నాడు. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అగ్ర స్థానం పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని ఎనిమిదో ప్లేస్ దక్కించుకున్నాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జర్దాన్ ఏకంగా 13 స్థానాలు ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం ఇబ్రహీం 676 రేటింగ్స్?తో 10వ స్థానంలో కొనసాగుతున్నాడు.

## రోజూ 3 గంటలు.. బాడీ బిల్డర్‌లా చెమటోడ్చి 11 కిలోలు తగ్గాడిలా..!

భారత క్రికెటర్లలో రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై ఒకప్పుడు జోరుగా చర్చించుకునేవారు. మాజీ క్రికెటర్ల నుంచి కామెంటేటర్ల వరకూ అందరూ హిట్‌మ్యాన్‌ను టార్గెట్ చేసేవారు. కానీ, ఇప్పుడు అలా కాదు. రోహిత్ చాలా చిక్కిపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు బాగా లావెక్కి పెద్ద పొట్టతో కనిపించిన రోహిత్.. ఇటీవల 'సియట్ టైర్స్' అవార్డుల కార్యక్రమంలో స్లిమ్‌గా కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఏంటీ ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభిమానులు సైతం నోరెళ్లబెట్టారునుకో. మరి.. ఇదంతా ఎలా సాధ్యమైందో తెలుసా..? టెస్టులకు వీడ్కోలు పలికిన తర్వాత రోహిత్ ఫ్యామిలీ ట్రిప్ వెళ్లాడు. తిరిగొచ్చాక అతడు తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. మళ్లీ వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కాలంటే ఫిట్‌గా మారడం అనివార్యం కావడం.. ఎలాగైనా సన్నబడాలనుకున్నాడు. అందుకు మాజీ కోచ్ అభిషేక్ నాయర్ సాయం తీసుకున్నాడు. ముంబైలో నాయర్ సూచలను పాటిస్తూ కఠినమైన దినచర్య పాటించాడు రోహిత్. తనకెంతో ఇష్టమైన ఆహారానికి సైతం దూరంగా ఉంటూ శ్రమించాడని మాజీ సారథి ఫిట్‌నెస్ వివరాలు పంచుకున్నాడు నాయర్. 'బరువు తగ్గడానికి రోహిత్ చాలా కష్టపడ్డాడు. రోజుకు మూడు గంటలు జిమ్‌లో చెమటోడ్చాడు. ఎక్కువగా కార్డియో వ్యాయామాలు చేసేవాడు. మొదటి ఐదు వారాలు అయితే.. బాడీ బిల్డింగ్ కోసం అన్నట్టుగా శ్రమించాడు. పూర్తిగా సన్నబడాలనుకున్న అతడు ఒకే వ్యాయామాన్ని 700 నుంచి 800 సార్లు చేసేవాడు. అందుకు రోజు గంట, గంటన్నర సెషన్ పట్టేది. ట్రై సెప్స్ కూడా ఎక్కువ చేసేవాడు. క్రాస్ ఫిట్ కోసం 15-20 నిమిషాలు కేటాయించేవాళ్లం. అంతేకాదు ఆహారం విషయంలోనూ క్రమశిక్షణ పాటించాడు. తనకెంతో ఇష్టమైన వడాపావ్.. వంటి చిరుతిళ్లకు దూరమయ్యాడు. ఇలా వారంలో ఆరు రోజులు.. రోజుకు మూడు గంటలు.. ఇలా మూడు నెలలు బ్రేక్ లేకుండా కష్టించాడు కాబట్టే..



రోహిత్ 11 కిలోలు తగ్గి స్లిమ్‌గా తయారయ్యాడు' అని రోహిత్ ఫిట్‌నెస్ రహస్యం వెల్లడించాడు అభిషేక్ నాయర్. వన్డే స్క్వాడ్‌లో చోటు కోసం తీవ్రంగా శ్రమించి సన్నబడిన రోహిత్.. ఆస్ట్రేలియపై తొలి వన్డేలో ఉసూరుమనిపించాడు. 8 పరుగులకే హేజిల్‌వుడ్ ఓవర్లో ఔటయ్యి అభిమానులను నిరాశపరిచాడు.

# స్పోర్ట్స్



## చరిత్ర సృష్టించిన కేన్ విలియమ్సన్

### 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న కేన్
### పలు రికార్డులు నమోదు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. ఈ పోరులో శతకం బాదడంతో పాటు న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న న్యూజిలాండ్ తొలి బ్యాటర్ గా ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ లో 27 పరుగుల వ్యక్తిగత స్కోర్ దగ్గర ఈ ఫీట్ నమోదు చేశాడు. విలియమ్సన్ ఈ 19 వేల పరుగుల ఫీట్ ను అంతర్జాతీయ క్రికెట్ లో 440 ఇన్నింగ్స్ లో నమోదు చేశాడు. తక్కువ ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ నమోదు చేసిన నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 399 ఇన్నింగ్స్ లో ఈ 19 వేల పరుగుల ఫీట్ ను నమోదు చేయగా.. సచిన్ తెందుల్కర్ (432), బ్రియాన్ లారా (433), జో రూట్ (444), రికీ పాంటింగ్ (444) ఇన్నింగ్స్ లో సాధించారు. అలానే తాజా సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాళ్ల జాబితాలోనూ స్థానం సంపాదించాడు కేన్ మామ. విరాట్ కోహ్లీ (82), జో రూట్ (53), రోహిత్ శర్మ (49), కేన్ విలియమ్సన్ (48), స్టీవ్ స్మిత్ (48) సెంచరీలు చేశారు. ఈ 19 వేల పరుగుల రికార్డ్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు (442) చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ గానూ నిలిచాడు విలియమ్సన్. ఈ క్రమంలో స్టీఫెన్ ఫ్లెమింగ్ (441 పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు.

## ఐపీఎల్ 2025కు సిద్ధమవుతోన్న ఉప్పల్ స్టేడియం

### స్టేడియాన్ని ఆధునీకరిస్తోన్న హెచ్‌సీఏ
### మారుస్తున్న స్టేడియం రూపురేఖలు

ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌కు తెలుగు రాష్ట్రాల్లో అతి కీలకమైన ఉప్పల్ స్టేడియం సిద్ధమవుతోంది. అరకొర సౌకర్యాలు.. ప్రేక్షకులకు తగినన్ని ఏర్పాట్లలో విఫలమై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఉప్పల్ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆధునీకరిస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు స్టేడియం రూపురేఖలు మారుస్తున్నారు. ఐపీఎల్ టోర్నీకి చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. టాటా ఐపీఎల్-18 వ సీజన్‌కు ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) యాజమాన్యంతో పాటు హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ఆదేశించారు . గతేడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని స్పష్టం చేశారు.'ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలి. స్టేడియంలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యత బాగుండాలి. అధిక రేట్లకు విక్రయించరాదు' అని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. మార్చ్ 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్‌పై అందరి దృష్టి పడింది. ఈసారి ట్రోఫీ కోస ఆరెంజ్ ఆర్మీ పూర్తిగా కసరత్తు అయ్యింది.



విశ్వేజి

## మండే ఎండల్లో కూడా ఫ్రెష్ లుక్..
# ఇలా చేస్తే మీ చర్మం మెరిసిపోవాల్సిందే



మిగతా సీజన్ లతో పోల్చితే ఎండాకాలంలో చర్మం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా చాలా ముఖ్యం. సమ్మర్ లో ఉండే బలమైన సూర్యకాంతి మరియు వేడి గాలుల కారణంగా, చర్మం పొడిగా మారుతుంది,చర్మం నల్లగా మారడం పెరుగుతుంది. కొన్నిసార్లు మండుతున్న అనుభూతి కూడా కలుగుతుంది. ఈ సమయంలో చాలామంది దానిని నివారించడానికి అనేక ప్రొడక్ట్ లను వాడుతుంటారు. అయితే రసాయన ఉత్పత్తులకు బదులుగా సహజ వస్తువులను ఉపయోగించడం ప్రయోజనకరం. దోసకాయతో తయారు చేసిన టోనర్ సమ్మర్ లో చర్మానికి మేలు చేస్తుంది. వేసవిలో కూడా మీ చర్మం తాజాగా, మెరుస్తూ ఉండాలని మీరు కోరుకుంటే మీ చర్మ సంరక్షణ దినచర్యలో దోసకాయ టోనర్ ను చేర్చుకోవచ్చు. దోసకాయతో తయారు చేసిన టోనర్.. చర్మాన్ని చల్లబరచడమే కాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. దోసకాయ టోనర్ ఎలా తయారు చేయాలి ఒక ఫ్రెష్ కీర దోసకాయని శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. ఇప్పుడు ఈ ముక్కలను మిక్సీలో వేసి కొంచెం నీరు పోసి గ్రైండ్ చేయాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని జల్లెడ ద్వారా వడకట్టి దానికి ఒక చెంచా రోజ్ వాటర్, ఒక చెంచా అలోవెరా జెల్ జోడించండి. మీకు కావాలంటే మీరు కొన్ని చుక్కల నిమ్మరసం కూడా జోడించవచ్చు. ఇప్పుడు ఈ టోనర్ ను స్ప్రే బాటిల్‌లో నింపి ఫ్రిజ్‌లో ఉంచండి. వేసవి కాలంలో కోల్డ్ టోనర్ చర్మానికి మరింత ఉపశమనం ఇస్తుంది. దోసకాయ టోనర్ ఎలా అప్లై చేయాలి? దీన్ని ఉపయోగించే ముందు మీ ముఖాన్ని బాగా కడగాలి. తర్వాత దాన్ని నేరుగా ముఖంపై స్ప్రే చేయండి లేదా కాటన్ ప్యాడ్ సహాయంతో తేలికగా అప్లై చేయండి. చర్మం తేమగా, తాజాగా ఉండటానికి ఉదయం, రాత్రి రెండు సమయాల్లోనూ దీన్ని అప్లై చేయడం మంచిది. మేకప్ వేసుకునే ముందు కూడా మీరు దీన్ని అప్లై చేసుకోవచ్చు. ఇది మేకప్‌ను బాగా సెట్ చేస్తుంది, చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. ఎండలోంచి బయటకు వచ్చిన తర్వాత దీన్ని అప్లై చేయడం వల్ల చర్మం చల్లబడి చికాకు తగ్గుతుంది. చర్మానికి దోసకాయ టోనర్ వల్ల కలిగే కొన్ని ముఖ్య ప్రయోజనాలు చర్మాన్ని చల్లబరుస్తుంది వేసవిలో తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం పొడిగా, నీరసంగా మారుతుంది. ఈ సమయంలో దోసకాయ టోనర్ చర్మాన్ని చల్లబర్చి ఉపశమనం ఇస్తుంది. దీనివల్ల ముఖం ఫ్రెష్ గా, రిలాక్స్‌గా ఉంటుంది. తేమను నిలుపుకుంటుంది దోసకాయలో పుష్కలంగా నీరు ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది చర్మం పొడిబారడాన్ని తొలగించి, తేమను నిలుపుకుని చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. టానింగ్ తగ్గిస్తుంది వేసవిలో సూర్యకాంతి కారణంగా టానింగ్ సమస్య సర్వసాధారణం అవుతుంది. దోసకాయ టోనర్ చర్మంపై ఉన్న టానింగ్ ను తేలికపరచడంలో సహాయపడుతుంది. చర్మానికి మునుపటిలా సహజమైన టోన్‌ను ఇస్తుంది. చెమటతో బాగా ఇబ్బందిపడుతున్నారా?..జస్ట్ ఇలా చేస్తే చెమట,దుర్వాసన ఉండవ్! చర్మాన్ని మెరిసేలా చేస్తుంది మీ ముఖం నీరసంగా కనిపిస్తే దోసకాయ టోనర్‌ను ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని రిఫ్రెష్ చేసి సహజమైన మెరుపును ఇస్తుంది. దీనివల్ల ముఖం మెరుస్తూ, ఆరోగ్యంగా కనిపిస్తుంది.



## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి.. శరీరానికి చలువతో పాటు ఆరోగ్యం కూడా,ఎలా చేయాలంటే..

మజ్జిగ చుక్క అట్లు దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో చాలా ప్రసిద్ధి చెందిన ఒక సాంప్రదాయ అల్పాహారం. పుల్లటి మజ్జిగను ఉపయోగించడం వల్ల ఈ అట్లు ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. ఇవి తేలికగా జీర్ణమవుతాయి, వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి సహాయపడతాయి. మజ్జిగ చుక్క అట్లు ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి. మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం పిండి - 1 కప్పు -పుల్లటి మజ్జిగ - 1 1/2 కప్పులు -ఉల్లిపాయ - 1 చిన్నది -పచ్చిమిర్చి - 2-3 -అల్లం - 1/2 అంగుళం ముక్క -కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1/2 టీస్పూన్ - ఉప్పు - రుచికి సరిపడా -నూనె లేదా నెయ్యి - అట్లు వేయించడానికి తగినంత %ూాఒజవతీఅంవఎవత్% మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం -ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. -రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15-20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. -స్టవ్ మీద ఒక నాన్-స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. -ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. -అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. -అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. -ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి. పొద్దున్నే ఈ పూరీ తింటే రోగాలన్నీ పరార్..షుగర్ పేషెంట్లు కూడా హాయిగా తినొచ్చు..ఎలా చేయాలంటే మజ్జిగ చుక్క అట్లు ప్రయోజనాలు మజ్జిగ చుక్క అట్లు కేవలం రుచికరమైనవే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి. వాటిలోని ముఖ్యమైన ప్రయోజనాలు ఏంటో చూడండి. తక్కువ కేలరీలు ఇతర అల్పాహారాలతో పోలిస్తే మజ్జిగ చుక్క అట్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి లేదా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనుకునే వారికి ఇది మంచి ఆప్షన్. నూనెను తక్కువగా ఉపయోగిస్తే కేలరీల మొత్తాన్ని మరింత తగ్గించవచ్చు. తేలికగా జీర్ణమవుతాయి మజ్జిగ, బియ్యం పిండి తేలికగా జీర్ణమయ్యే పదార్థాలు. కాబట్టి ఈ అట్లు కడుపుకు తేలికగా ఉంటాయి,

## వంకాయ, పాలు కలిపి తీసుకుంటున్నారా?
# అయితే ఇవి తెలుసుకోండి.. లేకపోతే మీకే డేంజర్.!



మన భారతీయ వంటకాల్లో వంకాయది ప్రత్యేక స్థానం. గుత్తి వంకాయ కూర నుండి వంకాయ బజ్జీల వరకు ఎన్నో రకాల రుచికరమైన వంటకాలను దీనితో తయారు చేసుకుంటాం. అలాగే, పాలు సంపూర్ణ ఆహారంగా పరిగణింపబడతాయి, కాల్షియం , ఇతర పోషకాలకు మంచి మూలం. ఈ రెండూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవే అయినా, కొన్ని ఆహార పదార్థాలను కలిపి తీసుకోకూడదని ఆయుర్వేదం చెబుతోంది. అలాంటి వాటిలో వంకాయ, పాలు కలయిక ఒకటి. వంకాయ, పాలను కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చని, కొన్ని రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనినే ఆయుర్వేద పరిభాషలో 'విరుద్ధాహారం' అంటారు. అంటే, ఒకటికొకటి సరిపడని ఆహార పదార్థాల కలయిక అన్నమాట. మరి వంకాయ, పాలు కలిపి తీసుకుంటే ఎలాంటి సమస్యలు రావచ్చు? వివరంగా తెలుసుకుందాం. ఆయుర్వేద దృక్కోణం : ఆయుర్వేదం ప్రకారం, ప్రతి ఆహార పదార్థానికి దాని స్వంత గుణం (వేడి లేదా చల్లదనం), రుచి (తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు), జీర్ణమయ్యే విధానం ఉంటాయి. వంకాయ వేడి చేసే గుణాన్ని (ఉష్ణ వీర్యం) కలిగి ఉంటుంది. పాలు సహజంగా చల్లని గుణాన్ని (శీతల వీర్యం) కలిగి ఉంటాయి, కానీ జీర్ణమైన తర్వాత వాటి ప్రభావం (విపాకం) కొందరిలో వేడిని పెంచవచ్చు లేదా జీర్ణక్రియపై భిన్నమైన ప్రభావాన్ని చూపవచ్చు. ఇలా భిన్నమైన గుణాలు, జీర్ణక్రియ ప్రక్రియలు కలిగిన ఆహారాలను కలిపి తీసుకున్నప్పుడు, అది మన జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని మోపుతుంది. జీర్ణక్రియ సరిగా జరగక 'ఆమం' (జీర్ణం కాని ఆహార వ్యర్థాలు, టాక్సిన్స్) ఏర్పడే అవకాశం పెరుగుతుంది. ఈ ఆమం శరీరంలో అనేక సమస్యలకు మూలకారణం అవుతుందని ఆయుర్వేదం వివరిస్తుంది. వంకాయ, పాలు కలయిక వల్ల వచ్చే సంభావ్య ఆరోగ్య సమస్యలు: అజీర్తి సమస్యలు: ఇది అత్యంత సాధారణంగా కనిపించే సమస్య. కడుపు ఉబ్బరం, గ్యాస్, తేన్పులు, కడుపులో అసౌకర్యం, కొన్నిసార్లు కడుపు నొప్పి వంటివి రావచ్చు. భిన్నమైన జీర్ణక్రియ ప్రక్రియల వల్ల ఆహారం సరిగా జీర్ణం కాకపోవడమే దీనికి కారణం. చర్మ సమస్యలు: విరుద్ధాహారం వల్ల ఏర్పడిన ఆమం (టాక్సిన్స్) రక్తంలో కలిసి చర్మానికి చేరినప్పుడు దురద, దద్దుర్లు, ఎగ్జిమా (తామర), మొటిమలు వంటి చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నమ్ముతారు. వంకాయ, పాల కలయిక కొందరిలో ఇలాంటి చర్మ ప్రతిచర్యలను ప్రేరేపించవచ్చు. అలెర్జీలు: కొందరికి వంకాయ పడకపోవచ్చు (నైట్ షేడ్ వెజిటబుల్స్ పడని వారు ఉంటారు), మరికొందరికి పాలు (లాక్టోస్ ఇంటాలరెన్స్ లేదా మిల్క్ ప్రోటీన్ అలెర్జీ) పడకపోవచ్చు. ఈ రెండింటినీ కలిపి తీసుకున్నప్పుడు, అలెర్జీ ప్రతిచర్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా? ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా? జీర్ణశక్తి మందగించడం: తరచుగా ఇలాంటి విరుద్ధ ఆహారాలను తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడి, జీర్ణశక్తి మందగించే అవకాశం ఉంటుంది. ఇది పోషకాల శోషణను కూడా ప్రభావితం చేయవచ్చు. కొందరిలో జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలు కూడా ప్రేరేపితం కావచ్చని కొన్ని సంప్రదాయ వాదనలున్నాయి. అయితే ఈ సమస్యలు అందరిలోనూ రావాలని లేదు. ఇది వ్యక్తి యొక్క శరీర తత్వం, జీర్ణశక్తి, ఎంత పరిమాణంలో తీసుకున్నారు, ఎంత తరచుగా తీసుకుంటున్నారు అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని వంటకాల్లో వంకాయతో పాటు పెరుగు లేదా మజ్జిగ వంటివి వాడతారు. పాలతో పోలిస్తే, పులియబెట్టిన పాల ఉత్పత్తులు (పెరుగు వంటివి) జీర్ణక్రియకు కొంచెం సులువుగా ఉండవచ్చు, కానీ వీటి విషయంలో కూడా మితంగా ఉండటం, మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం ముఖ్యం. వంకాయ కూర తిన్న వెంటనే పాలు తాగడం లేదా పాలతో చేసిన స్వీట్లు తినడం వంటివి చేయకపోవడం మంచిది.మధ్య కనీసం కొంత సమయం వ్యవధి ఉండేలా చూసుకోవాలి. వంకాయ, పాలు రెండూ పోషక విలువలు కలిగిన ఆహారాలే అయినప్పటికీ, ఆయుర్వేద సూత్రాల ప్రకారం వాటిని కలిపి తీసుకోకపోవడమే శ్రేయస్కరం. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు, అలెర్జీలు ఉన్నవారు ఈ కలయికకు దూరంగా ఉండటం ఉత్తమం.

# మార్కెట్

## కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ.. రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి



ప్రపంచ మార్కెట్లను ట్రేడ్ వార్ భయాలు ముంచెత్తడంతో, భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర సుంకాల భయాల నేపథ్యంలో రిస్క్-ఆఫ్ సెంటిమెంట్ నెలకొనడంతో, సెన్సెక్స్ , నిఫ్టీ 50 సూచికలు నష్టాలను మిగిల్చాయి.. సెన్సెక్స్ 930.67 పాయింట్లు ( 1.22 శాతం ) పతనమై 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు ( 1.49 శాతం ) నష్టపోయి 22,904.45 వద్ద స్థిరపడింది. మార్కెట్లో కేవలం 1081 షేర్లు మాత్రమే లాభపడగా, ఏకంగా 2721 షేర్లు నష్టాల బాట పట్టాయి. 131 షేర్లలో మాత్రం ఎటువంటి మార్పు లేదు. ఈ రాశులకు అఖండ సంపదను ప్రసాదిస్తున్న సూర్య భగనువాడు మదుపర్లు తమ ఈక్విటీ హోల్డింగ్‌లను విక్రయించడంతో, ఒక్కసారిగా 11 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. నిఫ్టీ 50 సూచికలో, %ాచీ+జ%, హిందాల్కో, సిప్లా వంటి దిగ్గజ కంపెనీలు వరుసగా ఆరు శాతానికి పైగా కుప్పకూలాయి. సుంకాల భయాలతో అమ్మకాలు ఊపందుకోవడంతో మార్కెట్ మరింత క్షీణించింది. 5 ఆటో, ఫార్మా, ఐటీ, మెటల్ రంగాల సూచీలు భారీగా పడిపోవడంతో, అన్ని రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 , నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 మధ్యాహ్నం సెషన్‌లో మూడు శాతం వరకు పడిపోవడంతో చిన్న , మధ్య తరహా మార్కెట్లు కూడా తీవ్రంగా నష్టపోయాయి.23,300 మార్క్ దాటి నిఫ్టీ.. ఐటీ, బ్యాంకింగ్ షేర్లకు భారీ మద్దతు" "అంచనాలకు మించిన పరస్పర సుంకాలు, ప్రపంచ వృద్ధి, ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలపై పెరిగిన అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉంది," అని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. "భారతీయ మార్కెట్, చాలా రంగాల, స్టాక్‌ల అధిక వాల్యుయేషన్లు సంభావ్య నష్టాలను పెద్దగా పట్టించుకోలేదని సూచిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

## ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్..
# మరింత పెరగనున్న ఐఫోన్ ధరలు..?



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. మిత్రులు, శత్రువులు అనే తేడా లేకుండా భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలతో (%ఖుతీఱటటం%) దాడికి దిగారు. అమెరికాకు దిగుమతయ్యే అన్ని దేశాల ఉత్పత్తులపై కనీసం 10 శాతం టారిఫ్‌లు విధించిన అధ్యక్షుడు ట్రంప్.. గరిష్ఠంగా 49 (అత్యధికంగా కంబోడియా) శాతం వరకు పన్నులు విధించారు. భారత్‌పై 26 శాతం, చైనాపై 34 శాతం, ఐరోపా దేశాలపై 20 శాతం వరకు సుంకాలు విధించారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు ఐఫోన్‌లు మరింత ప్రియం కానున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ అయిన యాపిల్ ఐఫోన్ ధరలు భారీగా పెరగనున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐఫోన్‌ల ప్రొడక్షన్ ప్రధానంగా చైనా కేంద్రంగా జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆ దేశ ఉత్పత్తులపై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. ఆ ప్రభావం ఐఫోన్ ధరలపై పడనుంది. ఐఫోన్ మోడల్‌ను బట్టి 30 నుంచి 40 శాతం వరకూ పెరగనున్నట్లు సమాచారం. అయితే, ధరల పెరుగుదల యాపిల్ సంస్థపై ఆధారపడి ఉంటుంది. టారిఫ్ భారాన్ని సంస్థే భరించడమా..? లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది. ప్రస్తుతం అందరికీ సులభంగా అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 అమెరికన్ డాలర్లుగా ఉంది. అంటే భారత కరెన్సీలో సుమారు రూ.68,000 అన్నమాట. అయితే, పన్నుల భారాన్ని సంస్థ వినియోగదారులపై మోపితే ఇదే మోడల్ ధర 1,142 డాలర్లకు చేరే అవకాశం ఉంది. అంటే ఇండియన్ కరెన్సీలో సుమారు రూ.97 వేలకుపైమాటే. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ (1టెరాబైట్ మోడల్) 2,300 డాలర్లకు.. అంటే రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. గతంలో యాపిల్ సంస్థకు కొన్ని ప్రత్యేక మినహాయింపులు లభించి పన్నుల భారాన్ని తగ్గించుకోగలిగింది. కానీ ఈసారి అటువంటి రాయితీలు లభించకపోవచ్చని సమాచారం. ఇప్పటికే ప్రధాన మార్కెట్లలో ఐఫోన్ విక్రయాలు ఆశించిన స్థాయిలో లేవు. తాజా పరిస్థితుల్లో ధరలు మరింతగా పెరిగితే అమ్మకాలు మరింత పతనం కానున్నాయని మార్కెట్ వర్గాల అంచనా. ఫలితంగా చైనా వెలుపల తయారయ్యే యాపిల్ ప్రధాన పోటీదారు అయిన శామ్‌సంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.

## మార్కెట్లకు ట్రంప్ సెగ

ముంబై : దేశీయ ఈక్విటీ మార్కెట్లకు ట్రంప్ టారిఫ్‌ల సెగ గట్టిగానే తాకింది. దేశీయ దిగుమతులపై 27 శాతం అదనపు సుంకాలు విధించనున్నట్టు ప్రకటించడంతో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. దీంతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో 800 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 322.08 పాయింట్లు పడిపోయి 76,295.36 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 82.25 పాయింట్లు కోల్పోయి 23,250.10 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 186 పాయింట్లు కోల్పోయింది. అయితే సూచీలు భారీగా నష్టపోయినప్పటికీ మదుపరుల సంపద పెరగడం విశేషం. బీఎస్ఈ నమోదిత సంస్థల విలువ రూ.35,170.32 కోట్లు పెరిగి రూ.4,13,33.265.92 కోట్లకు చేరుకున్నది. అమ్మకాల్లో ఐటీ షేర్లు ఐటీ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలను విధించడంతో ఈ రంగానికి చెందిన సూచీలు 10 శాతం వరకు నష్టపోయాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్ అత్యధికంగా 9.92 శాతం నష్టపోగా, కాఫోర్జ్ 7.77 శాతం, కేపీఐటీ టెక్నాలజీ 7.66 శాతం, టీసీఎస్ 3.98 శాతం, టెక్ మహీం ద్రా 3.79 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేరు 3.71 శాతం, ఇన్ఫోసిస్ 3.41 శాతం, విప్రో 2.75 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 1,348.57 పాయింట్లు లేదా 3.78 శాతం నష్టపోయి 34,293.59కి జారుకున్నది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ల పెంపు

తెలంగాణలో బిసి రిజర్వేషన్ అంశం రాజకీయ, చట్టపరమైన చర్చలకు కేంద్రబిందువుగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 'కామారెడ్డి బిసి డిక్లరేషన్' ద్వారా స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి అనుగుణంగా అసెంబ్లీలో బిల్లును ఆమోదించి గవర్నర్ వద్దకు పంపితే అది అటునుంచి రాష్ట్రపతికి చేరింది. నెలలు గడుస్తున్నా ఆమోదం పొందకపోవడం, హైకోర్టు సెప్టెంబర్ 30 లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించమని ఆదేశించడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ జిఒ నెం. 9 జారీ చేసింది. గ్రామ, వార్డుస్థాయి ఎన్నికల్లో 42% రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఉద్దేశించింది. ఇది రాజ్యాంగ విరుద్ధంగా తీసుకురాబడిందని కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. ప్రభుత్వం, పిటిషనర్ తరపున వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు ఈ జిఒపై మధ్యంతర స్టే ఇచ్చింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ బ్రేక్ పడింది. ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకునపడేసినట్టు అయింది. %ూశ్రీంశీ =ముం% – పాలమూరులో కోరలు చాస్తున్న గంజాయి %ూాఎజవతీఅంవఎవత్% రాజకీయ, చట్టపరమైన వర్గాల్లో ఈ స్టే చర్చనీయాంశమైంది. చాలామంది ఈ స్టేను ముందుగానే ఊహించారు. కొందరు నాయకులు స్థానిక అభ్యర్థుల్ని 'ఎన్నికల ముందు ఖర్చులు పెట్టకండి' అని హెచ్చరించారు. ఈ అంశం కేవలం స్టేకి మాత్రమే పరిమితం కాదు. ఇది భారత రిజర్వేషన్ విధానం, రాజ్యాంగ సవాళ్లు, రాజకీయ మార్పులతో ముడిపడి ఉంది. ముఖ్యంగా, రిజర్వేషన్‌కు 'ట్రిపుల్ టెస్ట్' సామాజిక, విద్యా వెనుకబాటుతనం, సరైన ప్రాతినిధ్యం లేకపోవడం, రిజర్వేషన్లు యాభై శాతానికి లోబడి ఉండడం మొదలైన అంశాల్ని 1992 ఇంద్రా సాహ్నీ కేసులో





సుప్రీం కోర్టు నిర్ణయించింది. 2024 తెలంగాణ కులగణన సర్వే డేటా ఈ టెస్ట్‌కు అవసరమైన ఎంపిరికల్ లోపాలను ఎత్తిచూపుతోందన్న విమర్శలు వస్తున్నాయి. 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వం చేసిన 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 3.63 కోట్లు. కానీ 2024 కులగణనలో మొత్తం జనాభా 3.70 కోట్లుగా నమోదైంది. 2011 నుండి 2014 మధ్య మూడేళ్లలో 13 లక్షలు (సగటున ఏడాదికి 4.33 లక్షలు) జనాభా పెరిగింది. %ూశ్రీంశీ =ముం% – మందే ముందు.. అదే పసందు! బిసిల్లో దాదాపు 120 కులాలు ఉండగా, కేవలం నాలుగైదు కులాలు మాత్రమే రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొందుతున్నాయన్న ఆరోపణలు బిసి సమాజం నుండే వ్యక్తం అవుతున్నాయి. మేమెంతో మాకంత నినాదం సరైందే. కానీ, అన్నివర్గాల్లో ఒక శాతం కూడా లేని కులాలు రాష్ట్రంలో వందకు పైగా ఉన్నాయి. మరి వారికెలా రిజర్వేషన్ కేటాయిస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దేశవ్యాప్తంగా రిజర్వేషన్ పెంపు ప్రయత్నాలు జరిగినపుడు కోర్టుల్లో న్యాయ సమీక్షకు గురైన ఉదంతాలు చాలానే ఉన్నాయి. ఇక్కడే తమిళనాడులో 69% రిజర్వేషన్ ఎలా సాధ్యమైందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. 1993లో జయలలిత ప్రభుత్వం తమిళనాడు బిసి, ఎస్‌సి, ఎస్‌టి (రిజర్వేషన్ ఆఫ్ సీట్స్) బిల్ –1993 తీసుకొచ్చి 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. 1991 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎఐఎడిఎంకె అలయన్స్ విజయం, పివి నరసింహారావు ప్రభుత్వం మెజారిటీకి ఎఐఎడిఎంకె మద్దతు అవసరం ఉండటంతో, 76వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అంశాన్ని 1994లో 9వ షెడ్యూల్‌లో చేర్చారు. %ూశ్రీంశీ =ముం% – సైబరాసురుల స్వైర విహారం %ూాఎజవతీఅంవఎవత్% భూసంస్కరణల కోసం తీసుకురాబడిన ఈ షెడ్యూల్ న్యాయ సమీక్ష నుండి రక్షణ ఇస్తుంది. 2007 ఐఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్తూ 9వ షెడ్యూల్లో చేర్చబడిన చట్టాలు కూడా రాజ్యంగ మౌలిక సూత్రాలకు అనుగుణంగా లేకుంటే న్యాయ సమీక్షకు అతీతం కావని తెలిపింది. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. తాము మతపరమైన రిజర్వేషన్‌కు వ్యతిరేకమని, ముస్లింలను బిసిల్లో చేర్చితే బిల్లుకు మద్దతు ఇవ్వమని బిజెపి బాహాటంగానే చెప్తుంది. రిజర్వేషన్ పెంపు జరిగితే మా వల్లనే జరిగిందని ప్రచారం చేసుకునే రాజకీయ పార్టీలు కనబడుతున్నాయి తప్ప రాజ్యాంగ మౌలిక సూత్రాలకు అనుగుణంగా బిసి రిజర్వేషన్లు కల్పించాలని స్పృహలేకపోవడం శోచనీయం. కోర్టుకు వెళ్లకూడదనే హక్కు ఎవరికీ లేదు. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అమలు చెస్తే ఎంతమంది కోర్టుకు వెళ్లినా కోర్టులు కూడా న్యాయం పక్షానే నిలుస్తాయి. %ూశ్రీంశీ =ముం% – సమభావనను పెంపొందించే దీపావళి తమిళనాడు మోడల్ తెలంగాణలో సాధ్యం కాకపోవచ్చు. అధికార కాంగ్రెస్ పార్టీ పాత జిఒలు, రీనోటిఫికేషన్‌తో ముందుకు వెళ్తుందా? లేదా సుప్రీంలో పోరాటం చేస్తుందా లేదా తమవంతు ప్రయత్నం తాము చేశామని ప్రజల్లోకి వెళ్లి, పార్టీపరంగా 42% సీట్లను బిసిలకు కేటాయిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. కేంద్రం 2026లో జనగణనతోపాటు కులగణన ప్రారంభిస్తుంది. దాని డేటా రిజర్వేషన్‌లపై ఏమేరకు ప్రభావం ఉంటుందో చూడాలి. తెలంగాణ కులగణన సర్వేలోపాలు, బిసిల్లో ముస్లిం, మైనార్టీలను కలపడం, బిసి ఉపవర్గీకరణ లేకపోవడం మొదలైనవి ట్రిపుల్ టెస్ట్‌కు సవాళ్లు. కోట్లాది మంది ఓటర్లు ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలు ఆలస్యమైతే, గ్రామీణ అభివృద్ధి, సెంట్రల్ గ్రాంట్లు కూడా ప్రభావితమవుతాయి. బిసిలకు సమతుల్య ప్రాతినిధ్యం లేకపోతే, సామాజిక అసమానతలు పెరుగుతాయి. రాజకీయ పార్టీలు మేమే బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేవారమని చెప్పుకోవడం కంటే బలమైన ఎంపిరికల్ డేటా, ఉపవర్గీకరణతో రాజ్యాంగ, చట్టపరమైన మార్గాలు ఎంచుకోవాలి.

## మావోలతో సంబంధాలు తెంచుకోండి..

నాయకులకు బండి సంజయ్ వార్నింగ్

హైదరాబాద్‌ః మావోయిస్టులతో సంబంధాలు ఉన్న వారు, మద్దతు ఇస్తున్న వారు వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హితవు హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మావోయిస్టుల నిర్మూలనతో పాటు అవినీతి, నేర, ఉగ్రవాద సంబంధాల నెట్ వర్క్‌ను వెలికి తీసి బయటపెట్టడానికి చర్యలు చేపట్టిన్నట్లు ఆయన ఆదివారం ట్వీట్ చేశారు. మావోలకు మద్దతునిస్తున్న వారు వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో గుట్టు బయటపడుతుందని ఆయన హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే వారు ఎవరైనా తప్పించుకోలేరని.. భద్రత విషయంలో కరుణ చూపకుండా కఠిన చర్యలు



తీసుకుంటామని సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్గత భద్రత విషయంలోనూ ముప్పు కలిగించే వారిని క్షమించేది లేదని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసే వారి వైపు నిలబడే వారు ఎవరైనా రాజీ లేదని తెలిపారు. రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతూ మావోలకు మద్దతు ఇస్తున్న నాయకులకు ఇదే తమ హెచ్చరిక అని ఆయన తెలిపారు.

## ఏఐ టెక్నాలజీతో హెచ్‌డీఎఫ్‌సీలో ఉద్యోగులను భారీగా తొలగిస్తారా..




ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగాల కోతలు ఉండబోవని ఆ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో శశిధర్ జగదీశన్ వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకులో జెనరేటివ్ ఏఐ సహా పలు టెక్నాలజీకి సంబంధించిన ప్రయోగాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వాటి ఫలితాలు 18 నుంచి 24 నెలల్లో కనిపిస్తాయని పేర్కొన్నారు. రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులను తొలగించే ప్రసక్తే లేదని తెలిపారు. ఇంకా చెప్పాలంటే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీలో ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులకు గొప్ప అవకాశం దక్కుతుందని సీఈవో శశిధర్ జగదీశ్ తెలిపారు. బ్యాక్‌ఎండ్ పనులు తగ్గించుకుని, ఆ సిబ్బందిని ఫ్రంట్ ఎండ్‌లో అలాగే టెక్ విభాగాల్లో ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం బ్యాంకులోను నిర్ణయాలు తీసుకునే సాధనంగా కాకుండా, ప్రక్రియల మెరుగుదల కోసం ఉపయోగిస్తున్నారని శశిధర్ జగదీశ్ తెలిపారు. టర్న్‌రౌండ్ టైమ్ తగ్గించడం, సేవలను సులభతరం చేయడం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాక్‌ఎండ్‌లో సామర్థ్యం పెరిగిన తర్వాత, ఆ సిబ్బందిని నేరుగా కస్టమర్లతో మమేకమయ్యే విధానాల్లో వినియోగిస్తామని స్పష్టం చేశారు. బ్యాంకింగ్‌లో పలు ఏఐ ప్రయోగాలు సక్సెస్ కాలేకపోయినప్పటికీ వాటిలో నుంచి నేర్చుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. వచ్చే 18 నుంచి 24 నెలల్లో ఈ ప్రయోగాల ఫలితాలు కనిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ అంటే ఉద్యోగాల కోత కాదని.. బ్యాంకింగ్ రంగంలో నూతన బాధ్యతలు, సరికొత్త అవకాశాలకు నాంది అని స్పష్టం చేశారు.

# మందే ముందు.. అదే పసందు!


'ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటికా మాటలాడి అన్యుల మనము నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు' అన్నాడు సుమతీ శతకకారుడు ఎప్పుడో. ఈ మాటను ప్రస్తుత మన రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా అన్వయించుకుంటూ ఉంటారు. అటువంటి రాజకీయ నాయకులలో అందెవేసిన చెయ్యి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది. రాజకీయాల్లో బాగా రాటుదేలిన వ్యక్తి ఆయన. ఒకటా రెండా.. దాదాపు 50 సంవత్సరాలుగా రాజకీయాల్లోనే మునిగి తేలుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం నుండి దిగిపోయాక ఇంకో మాట మాట్లాడితే తప్పులేదని సుమతీ శతకకారుడే చెప్పాడు కదా అనుకుంటారేమో ఆయన. చరిత్ర రీలు వెనక్కు తిప్పితే చంద్రబాబునాయుడు రాజకీయాల్లో 'ఎప్పటికామాటలాడి' అన్నవిధంగా అనేక సందర్భాల్లో, అనేక విషయాల్లో ప్లేటు ఫిరాయించి చెప్పిందొకటి చేసింది ఒకటి అన్నవిధంగా వ్యవహరించిన విషయం జగద్విదితం. %ూశ్రీంశీ =ముం% – కనుమరుగవుతున్న బిఆర్ఎస్.. ఎమ్మెల్సీ అద్దంకి కీలక వ్యాఖ్యలు %ూాఎజవతీఅంవఎవత్% మిగతా విషయాలు ఎలా ఉన్నా మద్యం విషయంలో ఆయన తీసుకున్న యూటర్న్ గురించి మాట్లాడుకోవాలి. ఎందుకంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మద్యం ఒక పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. 201419 కాలంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం విధానానికి సంబంధించి అక్రమాలు జరిగాయంటూ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసులో ఆయన బెయిల్ పై ఉన్నారు. 2024లో మళ్ళీ అధికారంలోకి రాగానే వైయస్సార్ కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులను, ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొందరు అధికారులను మద్యానికి సంబంధించిన కుంభకోణం జరిగిందనే ఒక కేసు పెట్టి జైలుకు పంపించారు. %ూశ్రీంశీ =ముం% – పారా అథ్లెట్ అర్చనకు కెటిఆర్ అండ ఈ రభస ఇలా జరుగుతున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ లో పెద్దయెత్తున కల్తీ మద్యం చలామణిలో ఉన్న విషయాలు బయటపడుతున్నాయి. ఇది కేవలం అక్కసుతో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు కాదు. ఎక్సైజ్ పోలీసులే స్వయానా కేసులు పెడుతున్నారు. ఇలా కల్తీ మద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగిపోతున్నదని, ప్రజారోగ్యం ఆందోళనలో పడిందని, కొందరు మరణించారని తాము సేకరించిన సమాచారంతో కొన్ని మీడియా సంస్థలు వార్తలు రాస్తే అందులో ఒక మీడియా సంస్థ సంపాదకుడిమీద, ఒకరిద్దరు విలేకరుల మీద ఆధారాలు చూపండని కేసులు పెడుతున్నారు. అందుకే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో చర్చ అంతా మద్యం చుట్టూ తిరుగుతున్నది. కాబట్టే చంద్రబాబు నాయుడు ఇతర అంశాల్లో కూడా తాను చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరించిన సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ ప్రస్తుతం మద్యం గురించి మాత్రమే మాట్లాడుకోవాలి. మద్యాన్ని నిషేధించాలని చాలాకాలంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదట మద్యాన్ని నిషేధించింది, తమకు పట్టుగల ప్రాంతాల్లో పకడ్బందీగా అమలు చేసింది అప్పటి పీపుల్స్ వార్ పార్టీ. %ూశ్రీంశీ =ముం% – నక్సల్స్ రహిత




జిల్లాలకు మహర్దశ: కిషన్ రెడ్డి %ూాఎజవతీఅంవఎవత్% 1994 కు ముందు కోట్ల విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఒక్క చుక్క మద్యం కూడా అమ్మకుండా పీపుల్స్ వార్ కట్టడి చేస్తే, అప్పటి కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు జువ్వాడి చొక్కారావు దానికి మద్దతు పలికారు. ఆయన గాంధేయవాది. జీవితాంతం మద్యపానాన్ని వ్యతిరేకించినవారు. అయితే చిత్రంగా విజయభాస్కర రెడ్డి ప్రభుత్వం నక్సలైట్ల మద్య నిషేధ కార్యక్రమాన్ని తూట్లు పొడిచేందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లో పోలీసుల పహరాలో మద్యం అమ్మకాలు సాగించింది. మద్యంనుండి లభించే ఆదాయం అటువంటిది మరి. అప్పుడే ప్రతిపక్షంలో ఉన్న ఎన్టీ రామారావు మద్యనిషేధాన్ని తన ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడుకొని, గెలిచిన వెంటనే మాట నిలుపుకొని సంపూర్ణ మద్య నిషేధం విధించారు. ఆరోగ్యరీత్యా వైద్యులు నిర్ణయిస్తే కొద్ది మోతాదులో మద్యం సేవించేందుకు పర్మిట్లను అనుమతించారు. కొన్ని మాసాలకే ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు మద్య నిషేధంపట్ల తాను మరింత కఠినంగా ఉంటానని చెప్పుకునేందుకు ఆ హెల్త్ పర్మిట్లను కూడా రద్దు చేశారు. అంతేకాదు, హైదరాబాద్ పాతబస్తీలోని కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో నడుస్తున్న ఒక విశాలమైన పార్కులో అప్పటి మద్య నిషేధ శాఖ స్వాధీనపరుచుకున్న అక్రమ మద్యాన్ని తానే రోడ్డు రోలర్ నడిపిస్తూ వాటిని ధ్వంసం చేసి, పత్రికల్లో ఫోటోలు వేయించుకున్నారు. అప్పుడది అవసరం, అందుకే అది చేశారు. %ూశ్రీంశీ =ముం% – మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు.. కొద్ది నెలల్లోనే మద్య నిషేధాన్ని సంపూర్ణంగా ఎత్తేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ఆయన చేసిన తొలి సంతకాలలో బెల్ట్ షాపుల ఎత్తివేత కూడా ప్రధానమైనది. బెల్ట్ షాపులు అధికారికంగా ఏర్పాటు చేసేవి కాదు. వాటిని ఎత్తివేస్తామని ఒక ముఖ్యమంత్రి అధికారికంగా సంతకం చేయడమేమిటి? అది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ బాధ్యత కదా అని ముక్కున వేలేసుకున్నవాళ్ళు కూడా ఉన్నారు. ఎక్సైజ్ శాఖ బాధ్యత అక్రమ మద్యం ఉత్పత్తిని నిరోధించడం, కల్తీ మద్యం పంపిణీ ఆపడం, అనధికారికంగా ఏర్పాటయే మద్యం దుకాణాలను అంటే బెల్ట్ షాపులను నిర్మూలించడం. అది అధికారులు సహజంగా చేసుకోవాల్సిన పని. సంతకం అయితే చేసారు కానీ, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ఆ ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఏ రీతిలో విచ్చలవిడిగా పెరుగుతూపోయాయో ఆంధ్రప్రదేశ్ లో ఏ గ్రామానికి వెళ్లి ప్రజలు అడిగినా చెబుతారు. 2019లో ఆయన ఓడిపోయి వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాను పాదయాత్ర సందర్భంగా కానీ, ఇతరత్రా కానీ చెప్పిన సంపూర్ణ మద్య నిషేధానికి బాటలు వేస్తూ మద్యం విధానాల్లో పలు మార్పులు తీసుకొచ్చారు. మద్యం విక్రయాలు ప్రైవేట్ వారి చేతుల్లో లేకుండా చేశారు. దుకాణాల సంఖ్య బాగా తగ్గించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అమ్మకాలు సాగించారు. ప్రభుత్వ కార్యాలయాల పనివేళల మాదిరిగానే అవి ఉదయం తెరిస్తే సాయంత్రం మూసివేసేవారు. అదేవిధంగా, మద్యం ధరలు విపరీతంగా పెంచేశారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన బ్రాండ్లనే ఈ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మినా ధరలు మాత్రం బాగా పెంచారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క బెల్టుషాపు కూడా లేకుండా కఠినమైన చర్యలు తీసుకున్నారు. దీనివల్ల నిజానికి ప్రభుత్వ ఆదాయం చాలా తగ్గుతుంది. అయినప్పటికీ ప్రచార సమయంలోగానీ, అంతకు ముందుగానీ తాను చెప్పినట్టు సామాన్య ప్రజలకు మద్యం అందుబాటులో లేకుండా చేసినట్లయితే వారిని తాగుడుకు బానిసలు కాకుండా కాపాడటానికి ప్రయత్నించవచ్చునని ఆయన ప్రభుత్వం సంపూర్ణంగా నమ్మింది. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి తరచూ చెప్తుండిన మాట మద్యం బాటిల్ ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా ధరలుంటాయని. ఆచరణలోనూ ఆయన అదే చేసి చూపించారు. కేరళ వంటి మరికొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికీ మద్యం అమ్మకాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరుగుతాయి. వీటితోపాటు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ప్రతి మద్యం బాటిల్ ను విక్రయించే ముందు వినియోగదారుడి ఎదుటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చూపించే పద్ధతిని కూడా ప్రవేశపెట్టింది.నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో మూడు శాతం మాత్రమే పెరిగింది. మన్యం, తిరుపతి, బాపట్ల జిల్లాల్లో నాలుగు శాతం మాత్రమే పెరిగినట్టు అందుబాటులో ఉన్న లెక్కలు చెబుతున్నాయి. దీనికి కారణం కల్తీ మద్యం విక్రయాలన్నది స్పష్టం. ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కూడా ఈ కల్తీ మద్యం మీద చర్చ జరగడం, నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఎక్సైజ్ శాఖ సూచించడం ఆంధ్రప్రదేశ్ లో మద్యానికి సంబంధించిన ఆందోళనకర పరిస్థితులకు అద్దం పడుతున్నది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ విషయంలో విచారణ సందర్భంగా ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో పే ర్కొన్నట్టు రాజకీయ నేతల మీద కేసులు ఉండటంలో ఆశ్చర్యమేమీ లేదు.

## ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్

పొరుగు దేశం పాకిస్తాన్ ఇంటాబయటా పెను సమస్యలతో సతమతమవుతోంది. ఉగ్రవాదాన్ని ఎగదోసి, ఆ మంటల్లో చలికాచుకుందామనుకున్న దాయాదిని ఇప్పుడవే మంటలు చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వడం లేదు. ఒకవైపు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, దేశాన్ని ఎలా గట్టెక్కించాలో తెలియక పాక్ పాలకులు సతమతమవుతుంటే, ఉగ్రవాదం పెనుభూతమై కోరలు సాచి కబళించబూనడంతో దిక్కుతోచడం లేదు. గాజాలో పెచ్చుమీరుతున్న మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ వారం రోజుల క్రితం ప్రధాన రాజకీయ పార్టీలలో ఒకటైన తెహ్రీక్ –ఇ–లబ్బైక్ పాకిస్తాన్ కార్యకర్తలు ఇస్లామాబాద్, లాహోర్, కరాచీ వంటి ముఖ్య నగరాల్లో చేసిన ఆందోళనలు ఆ దేశంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంతగా క్షీణించిందో కళ్లకుకట్టాయి. %ూశ్రీంశీ =ముం% – మందే ముందు.. అదే పసందు! %ూాఎజవతీఅంవఎవత్% ఆ అల్లర్లను అణచివేశామన్న సంతృప్తి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి ఒక్క రోజైనా మిగలకుండానే అఫ్గానిస్తాన్‌తో ఘర్షణలు పెచ్చుమీరాయి. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు ఊపిరులూది, ఇండియాపైకి ఎగదోసి వినోదం చూద్దామనుకున్న దాయాది దేశానికి తెహ్రీక్–ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) సీమాంతర ఉగ్రవాదం ఎలా ఉంటుందో రుచి చూపిస్తోంది. అఫ్గాన్ గడ్డపైనుంచి పాకిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ పాక్ ప్రభుత్వానికి కంటిమీద నిద్ర లేకుండా చేస్తోంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో ఇటీవల జరిపిన దాడుల్లో సైనిక నష్టం జరగడంతో పాక్ భగ్గుమంది. టిటిపి ప్రధాన నేతలను మట్టుబెట్టే ఉద్దేశంతో కాబూల్ పై బాంబు దాడులకు తెగబడటంతో తాలిబాన్ ప్రభుత్వం ఎదురు దాడులు ప్రారంభించింది. %ూశ్రీంశీ =ముం% – సైబరాసురుల స్వైర విహారం ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత్ చేపట్టిన సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సిందూర్ ను తప్పుబట్టిన పాకిస్తాన్‌కు సీమాంతర ఉగ్రవాదం ఎంతటి ప్రమాద హేతువో ఇప్పుడు అర్థమవుతున్నట్లుంది. వాస్తవానికి అఫ్గానిస్తాన్ –పాకిస్తాన్ మధ్య సంబంధ బాంధవ్యాలు మొదటినుంచీ అంతంతమాత్రమే. ఇరుదేశాలనూ విభజిస్తున్న డ్యూరాండ్ రేఖను తాము గుర్తించబోమంటూ అఫ్గాన్ మొదటినుంచీ తెగేసి చెబుతూ వస్తోంది. తాలిబాన్ల చేతికి పగ్గాలు వచ్చాక ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. దీనికి ప్రధాన కారణం తెహ్రీక్–ఇ–తాలిబాన్ పాకిస్తాన్ సంస్థే. 2007లో ఏర్పడిన ఈ సంస్థ షియా వ్యతిరేక ఉద్యమాన్ని నెత్తికెత్తుకుని, ఆత్మాహుతి బాంబుదాడులకు పాల్పడటంతో అనతికాలంలోనే నిషేధానికి గురైంది. అఫ్గానిస్తాన్‌లో అమెరికా ఆక్రమణలకు మద్దతు పలికిందన్న కారణంగా పాకిస్తాన్ పై టిటిపి కక్ష గట్టింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు టిటిపిని దారికి తెచ్చేందుకు తాలిబాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కానీ, ఏ ఒప్పందమూ కుదరకముందే ఆయన జైలుపాలయ్యారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ప్రధాని షెహబాజ్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడమే లక్ష్యంగా టిటిపి మరింతగా పేట్రేగిపోతోంది. %ూశ్రీంశీ =ముం% – సమభావనను పెంపొందించే దీపావళి %ూాఎజవతీఅంవఎవత్% గత ఎనిమిది నెలల్లో టిటిపి 2414 మంది పాక్ పౌరులను హతమార్చినట్లు పాకిస్తాన్‌కు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ సంస్థ అధ్యయనంలో తేలింది. తాజాగా టిటిపి పాక్ సైనికులను లక్ష్యం చేసుకోవడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అఫ్గాన్–, పాక్ రాజకీయ సంక్షోభంపై ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించినా, మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్‌తో సన్నిహిత సంబంధాలను ఆశిస్తున్న చైనా మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడనే విధంగా పాక్ తో వైరం అఫ్గానిస్తాన్‌ను భారత్‌కు దగ్గర చేసింది. ఆ దేశ విదేశాంగ మంత్రి భారత్‌లో పర్యటిస్తున్నప్పుడే పాక్– అఫ్గాన్‌ల మధ్య ఘర్షణలు తలెత్తడం కాకతాళీయమే అయినా, భారత్ కు ఈ పరిణామం కలిసివచ్చే అంశమే. ఇరుగుపొరుగు దేశాలతో భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో అఫ్గాన్ దగ్గర కావడం ఒకింత హర్షించదగిన పరిణామం. అఫ్గాన్‌లో తాలిబాన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించకపోయినా, పూర్తిగా ఆ దేశంతో దౌత్య సంబంధాలను తెంచుకోలేదు. %ూశ్రీంశీ =ముం% – బిసి రిజర్వేషన్లకేదీ శాస్త్రీయ పరిష్కారం? తాజాగా అఫ్గాన్ విదేశాంగ మంత్రి పర్యటనతో సంబంధాలు మళ్లీ బలోపేతం కానున్నాయి. కాబూల్‌లో నాలుగేళ్ల క్రితం మూసివేసిన దౌత్య కార్యాలయాన్ని మళ్లీ తెరిచేందుకు భారత్ అంగీకరించడం ఒక శుభపరిణామం. అఫ్గానిస్తాన్ పునర్ నిర్మాణంలో భారత్ ఇప్పటికీ తన వంతు పాత్ర పోషిస్తోంది. తాజా బడ్జెట్ లోనూ 25 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాకిస్తాన్‌ను కట్టడి చేసేందుకు అఫ్గాన్‌తో స్నేహం వెదకబోయిన తీగ కాలికి తగిలిన చందంగా ఉపయోగపడుతుందని ఆశిద్దాం.







# వేములవాడకు చేరుకున్న శృంగేరి పీఠాధిపతి

**-స్వాగతం పలికిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది**

**వేములవాడ, అక్టోబర్ 19(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి చేరుకున్నారు. ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ పట్టణంలోని చెక్కపెల్లి బస్టాండ్ వద్దకు చేరుకున్న స్వామివారికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బిగితే, ఈఓ రమాదేవిలు ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి స్థానిక భక్తులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రజలు గజమాలతో, మంగళహారతులతో స్వాగతం పలుకగా స్వామివారు ధర్మ విజయయాత్ర రథం పై నుండి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. పీఠాధి పతిని చూసేందుకు తరలి వచ్చిన జనంతో వేములవాడ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎటు చూసిన భక్తిభావం వెల్లి విరిసింది. అడుగడుగునా పువ్వులు చల్లుతూ స్వామివారి దర్శనం కోసం అశేష భక్తజనం బ్రహ్మరథం పట్టారు. సోమవారం స్వామివారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయ, పట్టణ అభివృద్ధిపై సూచనలు, సలహాలు అందించనున్నారు.

# మునుగోడు నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తా

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**మునుగోడు అక్టోబర్ 19 (నినాదం) :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మునుగోడు నియోజకవర్గం మరిగూడ మండల కేంద్రంలోని, కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను( 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ మొదలుగునవి ) ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. తమ పాఠశాలను సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు కోలాటాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికిన కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది. గుమ్మడి కాయ కొట్టి తరగతి గదులను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు అనంతరం, కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్



మునుగోడు ప్రజలందరిది అని అన్నారు.విద్య వైద్యం విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది అని తెలిపారు. మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని, ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను ప్రోతించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు.కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు అని తెలియజేశారు. రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించామని అన్నారు. మునుగోడు ప్రజల తరపున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడపిల్లలంటే మహాలక్ష్మి లు త్యాగానికి మారుపేరు మహిళలు ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదని ఆయన అన్నారు. ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని అన్నారు. చదువు విషయంలో పిల్లల పై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదన్నారు.

# ఎంపిటిసీకి నై సర్పంచ్‌కు సై



**వికారాబాద్, అక్టోబర్ 19(నినాదం ):** స్థానిక సంస్థల ఎన్నికల ఆడవిడి తగ్గినప్పటికి ఆయా పార్టీలు అభ్యర్థుల వేట కొనసాగిస్తున్నారు. ఆలస్యమైనా ఎన్నికలు జరగనున్నాయని భావించి ఎంపీ టీ సీ, జడ్పిటీ సీ అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. గతంతో పోల్చుకుంటే ఈ సారీ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసి పదవి పట్ల పెదవి విరుస్తున్నారు. జిల్లాలో 227 ఎంపీటీసి స్థానాలు,20 జడ్పిటీసి స్థానాలు ఉన్నాయి. 594 సర్పంచ్,5,58 వార్డులు ఉన్నాయి. మొత్తం 6,99,895 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషుల ఓట్లు 3,44,963, 3,34,912 మహిళా ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీ టీసి స్థానాలకు పోటీ చేయాలంటే ప్రధాన పార్టీల నుండి కూడా పోటీ చేయాలంటే జంకుతున్నారు. ఉన్నట్లు ఖర్చు చేసి పోటీపడి విజయం సాధించి అనంతరం ఎంపీటీసీ పదవి అలంకారంగా ఐదు సంవత్సరాలు కొనసాగాలి తప్ప ఈ పదవి ఎంపీపీ ఎన్నిక సమయంలోనే విలువ ఉంటుందని ఈ తంతు ముగిశాక పట్టించుకునే దిక్కు ఉండదనే అభిప్రయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మండల వ్యవస్థ ఏర్పడినప్పుడు నేరుగా ఎపిపీ పదవికి నేరుగా ఎన్నికలు జరిగేవి. మూడంచల పద్ధతి ఏర్పడినప్పటి నుండి ఎంపీ టీసి స్థానాలు ఏర్పాటు చేశారు. గతంలో ఈ పదవి ఆశించే వారు నామమాత్రపు ఖర్చుతో ఎన్నికలకు సిద్ధమైయ్యే వారు. నేడు ఏ ఎన్నికైన కొంత ఖరీదైనదిగా మారింది. ఈ నేపథ్యంలో ఎంపీటీసి పదవిపై ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో ఆయా పార్టీలు బలవంతంగా అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుప డానికి కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా సర్పంచ్ పదవి కి డిమాండ్ పెరిగింది. ఒకో గ్రామంలో ఐదు నుండి పది మంది వరకు పోటీ పాడాలని పావులు కదుపుతున్నారు. ఎంత ఖర్చైనా సిద్ధపడుతున్నారు. రిజర్వేషన్ ఏదైనా డిమాండ్ అధికంగా ఉందని జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

# హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అడ్లూరి

**క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్ని సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతా**

**వచ్చే శనివారం నేను గుడికి వస్తా మీరే డేట్ టైమ్ చెప్పండి మాజీ మంత్రి హరీష్ రావుకు సవాలు ఛాలెంజ్ విసిరిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం):** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆదివారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూడా చైర్మన్ కలిసి మంత్రి మాట్లాడుతూ,సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా, అని మంత్రి అడ్లూరి మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు.డేట్, టైమ్ నేనే చెబుతున్నా సిద్ధమా హరీష్ రావు లేక నువ్వే చెబితే నేనే వస్తా, అంటూ సూటిగా ప్రశ్నించారు.క్యాబినెట్‌పై అవహేళన చేయడం తగదు రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు.దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడం అన్యాయం, అన్నారు.నీతి, ధర్మం, న్యాయం ఉంటే నా సవాల్ స్వీకరించు. తెలంగాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించడం ఎక్కడివి అని అడ్లూరి ప్రశ్నించారు.నీ కుటుంబ సభ్యురాలు కవిత చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించి చెప్పింది.నేరెళ్ల ఘటనపై కవిత చేసిన ఆరోపణలకు కూడా జవాబు చెప్పు, అని అడ్లూరి నిలదీశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కూలింది కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పండి. కాళేశ్వరం అవినీతి లెక్క తేల్చండి అన్నారు.మీ హయాంలో రాష్ట్ర ఖజానా దోచుకోవడం, దాచుకోవడమే జరిగింది, అని మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు 2004 ముందు నీ ఆస్తులు ఎంత ఉండేవి 2023 నాటికి ఎలాగో తెలియని రీతిలో ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా పెరిగాయి. రబ్బరు చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి, అని వ్యాఖ్యానించారు.దళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు తట్టుకోవడం లేదు.గతంలో ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమానించారు,కదా అని అడ్లూరి వ్యాఖ్యానించారు.కానీ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా నన్ను పక్కన కూర్చోబెట్టుకుని నా శాఖ సమస్యలను పరిష్కరిస్తున్నారు, అని మంత్రి వివరించారు.ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం పై మా చిత్తశుద్ధిని ప్రశ్నించడం తగదు.ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?"అని అడ్లూరి ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు.గత పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ఇది నిజం కాదా అని హరీష్ రావును ప్రశ్నించారు బీజేపీతో కుమ్మక్కాయింది మీరు మేము కాదు.మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులం ఇది సెక్యులర్ పార్టీ. మత రాజకీయాలతో మాకు సంబంధం లేదు.కానీ బీజేపీతో కుమ్మక్కైనవారు మీరే," అని మంత్రి స్పష్టం చేశారు.మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్దిపేటకు మళ్లించడం ఏ న్యాయం ఇది సరికాదు.హరీష్ రావు , మీ నోరు అదుపులో పెట్టుకోండి. ప్రజా ప్రతినిధిగా మాట్లాడే బాధ్యత గుర్తుంచుకోండి, అని అడ్లూరి హెచ్చరించారు.ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఆ సమయానికల్లా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం.ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్-1, గ్రూప్-2 నియామకాలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇచ్చాం. పేద ప్రజల ఇల్లు సహకారం చేసే దిశగా ఇందిరామ్మ ఇళ్ళను కట్టిస్తున్నాం. అన్నారు.అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, అలాగే మహాలక్ష్మి లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను నెరవేరుస్తున్నాం.మీ హయంలో పది ఏళ్ల పాటు ఈ పరీక్షలు ఎందుకు జరగలేదు అని అడ్లూరి ప్రశ్నించారు.మీ హయంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించలేకపోయారు. కనీస మద్దతు ధర ఇవ్వలేదు.,మేము మాత్రం ఆర్థిక ఇబ్బందులు మధ్యా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం, అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ కొరివి అరుణ్ కుమార్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ తాజుద్దీన్,దండి రవీందర్,చెర్ల పద్మ, సమద్ నవాబ్, కొట్టే ప్రభాకర్,లైక్,నాగరాజు,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

NINADAM
CINEMA

# మహేష్ ఎక్కడ? నమ్రతకు ఫ్యాన్స్ ప్రశ్న...!




దీపావళి పండుగ సెలబ్రిటీలకు చాలా ఇష్టమైన పండుగ అని చెప్పొచ్చు. వ్యక్తిగతంగా జరుపుకోవడం మాత్రమే కాదు బిజీ జీవితంలో అరుదుగా మాత్రమే కలవగలుగుతున్న సన్నిహితులకు, పరిచయస్థులకు దీపావళి బాష్ పేరిట పార్టీలు ఇవ్వడానికి కూడా ఇదే చక్కని సందర్భంగా స్టార్స్ భావిస్తారు. దాంతో ఈ సమయంలో దీపావళి పార్టీలు జోరుగా సాగుతాయి. మన టాలీవుడ్‌తో పోలిస్తే బాలీవుడ్‌లో ఇవి ఒక సంప్రదాయంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో ముంబైలో ఝాన్సీరెడ్డి అనే సన్నిహితులు ఇచ్చిన ఈ పార్టీకి పలువురు బంధుమిత్రులతో పాటు మన సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రతా శిరోడ్కర్ కూడా హాజరయ్యారు. ఈ పార్టీకి ఆమె సోదరి శిల్పా శిరోడ్కర్ కూడా వచ్చారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు ఇద్దరూ పార్టీలో సరదాగా గడుపుతూ సందడి చేశారు. ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. ఈ పార్టీలో మహేష్, నమ్రతల కుమార్తె తాజా యాడ్ వరల్డ్ యంగెస్ట్ సెన్సేషన్ సితార కూడా పాల్గొంది. సందర్భంగా నమ్రత తమ ఘట్టమనేని అభిమానులతో తన దీపావళి వేడుకల విశేషాలను పంచుకున్నారు. తన కుమార్తె సితార ఘట్టమనేని సోదరి శిల్పా శిరోద్కర్‌తో తాము కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేశారు.ఆ ఛాయా చిత్రాలను పంచుకుంటూ, నమ్రత 'వెచ్చదనం, వెలుగులు అద్భుతమైన వ్యక్తులతో నిండిన సాయంత్రం... నిజంగా మరపురాని దీపావళి రాత్రులు... మమ్మల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు' అంటూ క్యాప్షన్‌లో రాశారు. ఈ ఫొటోలో హైదరాబాద్ నగర ప్రముఖులు పింకీ రెడ్డి వంటివారు కూడా నమ్రత బృందంలో కనిపించారు. అయితే సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఊరుకుంటారా? తమ అభిమాన కథానాయకుడు లేకుండా ఆయన భార్య వేడుకలు జరుపుకుంటే.. అడగకుండా ఉంటారా? అందుకే ఆ ఫొటోల కింద కామెంట్లు వెల్లువెత్తాయి. మహేష్ బాబు ఎక్కడ అంటూ పలువురు ఫ్యాన్స్ ప్రశ్నలు కురిపించారు. ఒకరు, 'మన సూపర్ స్టార్ ఎక్కడ?' అని ఆరా తీయగా మరికొందరు, 'బాబు ఎక్కడ' అనీ అడిగారు. నమ్రతను తన కుమార్తెతో కలిసి ఉన్న మరిన్ని ఫోటోలను షేర్ చేయమని కొంతమంది సోషల్ మీడియా వినియోగదారులు అభ్యర్థించారు. మరోవైపు రాజమౌళి తీస్తున్న సినిమా షూటింగ్‌లో మహేష్ ప్రస్తుతం బిజీ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.



# 50 ఏళ్ల వయసులో చెక్కు చెదరని అందం..

ఒకప్పుడు తెలుగులో అందం, అభినయంతో కట్టిపడేసిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. మీనా, సిమ్రాన్, సంఘవి, సంగీత, రీమా సేన్, ఆర్తి అగర్వాల్ వంటి తారలు ఇండస్ట్రీలో చక్రం తిప్పారు.స్టార్ హీరోలతో అనేక బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇప్పుడు కొందరు ల్లో కొనసాగుతుండగా.. మరికొందరు మాత్రం ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయారు. తాజాగా ఓ సీనియర్ హీరోయిన్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టగలరా.. ? ఒకప్పుడు అందం, అభినయంతో టాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేసింది. మెగాస్టార్ చిరంజీవి నుంచి మహేష్ బాబు వరకు స్టార్ హీరోలతో ఆడిపాడింది. ఇప్పుడు 50 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. ఇంతకీ ఆమె ఎవరంటే..మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మరెవరో కాదండి. ఒకప్పటి అందాల రాశి సోనాలి బింద్రే. మెగాస్టార్ చిరంజీవితో ఇంద్ర, మహేష్ బాబుతో మురారి వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకప్పుడు అందం, అభినయంతో తెలుగు సినీరంగంలో తనదైన ముద్ర వేసింది.తెలుగులో ఆమె చేసింది తక్కువ లే అయినప్పటికీ తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. క్యాన్సర్ కారణంగా చాలా కాలం లకు దూరంగా ఉన్న ఆమె.. ఇప్పుడిప్పుడే తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫోటోస్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.50 ఏళ్ల వయసులో ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తుందంటూ కామెంట్స్ చేస్తున్నారు. పింక్ కలర్ చీరకట్టులో రెట్రో హీరోయిన్ గా ముస్తాబై సోనాలి షేర్ చేసిన ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి. ప్రస్తుతం ఆమె హిందీలో పలు షోలకు జడ్జిగా వ్యవహరిస్తున్నారు. అలాగే ల్లో అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మోడలింగ్ రంగం ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన సోనాలి.. 1994లో ఆగ్ చిత్రంతో తెరంగేట్రం చేసింది. అప్పుడు ఆమె వయసు 19 సంవత్సరాలు. ఆ తర్వాత హిందీలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే మహేష్ బాబు సరసన మురారి తో ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఈ మూవీతో తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది.

# పవన్ కల్యాణ్ ఓజీ.. ఆ సాంగ్ వచ్చేసింది



పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం ఓజీ ఈ సినిమాకు సుజిత్ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 25న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాశ్ రాజ్, శ్రియారెడ్డి, ప్రియాంక మోహన్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి సాంగ్‌ను రిలీజ్ చేశారు. గన్స్ అండ్ రోజెస్ అనే ఫుల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు విశ్వ వేమూరి లిరిక్స్ అందించగా..హర్ష ఆలపించారు. ఈ మూవీకి తమన్ సంగీతమందించారు. ఈ సినిమా అక్టోబర్ 23 నుంచి ఓటీటీలో ప్రసారం కానుంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.



# నేషనల్ అవార్డ్ వచ్చినా సరే చెత్తకుండిలో పడేస్తా : విశాల్

నటుడు విశాల్‌కు తమిళ, తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు ఉన్నారు. ఈ ఏడాదిలో మదగజరాజ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నారు. ఆపై నటి ధన్సికతో నిశ్చితార్థం కూడా జరిగింది. త్వరలోనే కొత్త జీవితాన్ని ప్రారంభించనున్నారు. ప్రస్తుతం మకుటం చిత్రం కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందే. దర్శకుడు రవి అరసుతో పలు విభేదాలు రావడంతో ఈ మూవీని తానే తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో ఇంటర్వ్యూ ఇచ్చారు. అయితే, అవార్డ్స్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు కోలీవుడ?లో దుమారం అవుతున్నాయి.సినిమా, నటీనటులకు వచ్చే అవార్డ్స్ గురించి విశాలు ఇలా అన్నారు. కోట్ల మంది ప్రజలున్న ఈ దేశంలో కేవలం ఏడెనిమిది మంది కలిసి ఒక జ్యూరీగా ఏర్పడి ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు అంటూ అవార్డుల కోసం ఎలా ఎంపిక చేస్తారని విశాల్ అభిప్రాయపడ్డారు. ఇదంతా నాన్సెన్స్ అంటూనే తనకు జాతీయ పురస్కారం దక్కినా సరే చెత్తబుట్టలోనే పారేస్తానని ఆ ఇంటర్వ్యూలో అన్నారు. అవార్డులను తానంతగా నమ్మనని, అవి పనికిరాని విషయం అంటూ పేర్కొన్నారు. ఇది కేవలం తనకు అవార్డు రాకపోవడం వల్ల చేస్తున్న కామెంట్ కాదన్నారు. ఒకవేళ భవిష్యత్‌లో తనకు అవార్డ్ వచ్చినా సరే ఇదే మాటపై కట్టుబడి ఉంటానన్నారు. నిజమైన గుర్తింపు అనేది ప్రేక్షకుల నుంచి మాత్రమే వస్తుందనే క్లారిటీ తనకు ఉందన్నారు. తాను ఎప్పటికీ అది మాత్రమే నమ్ముతానని విశాల్ చెప్పారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.సినిమా కోసం ఎలాంటి స్టంట్స్ అయినా సరే తానే స్వయంగా చేస్తానని విశాల్ అన్నారు. దీంతో ఇప్పటి వరకు చాలా గాయాలు అయ్యాయి అన్నారు. ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని విశాల్ చెప్పారు. తన సినిమాలకు డూప్ ఉండరని క్లారిటీ ఇచ్చారు. డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741